1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

సంపుటి : 3 సంచిక : 85 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 30 మార్చి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 85 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Monday 30 March 2026 PAGES : 8 PRICE : 3/-

## ఏ ఎన్నికలు జరిగినా
# విజయం తెదేపాదే కావాలి



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

తెదేపా కోసం ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారని, ఆస్తులు పోగొట్టుకున్నారని ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. విజయాలే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ తెదేపా చూసిందని చెప్పారు. ఎన్ని కుట్రలు చేసినా పార్టీని ఎవరూ ఏమీ చేయలేకపోయారని.. ఇకపైనా చేయలేరన్నారు. తెదేపా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.

“సమర్థంగా పనిచేసే కార్యకర్తలకే పార్టీలో గుర్తింపు ఉంటుంది. వారి త్యాగాలను విస్మరిస్తే చాలా ప్రమాదం. ఏ ఎన్నికలు జరిగినా.. తెదేపా గెలవాలి. ఈ విషయాన్ని కార్యకర్తలు, నేతలు గుర్తుంచుకోవాలి. అభివృద్ధి కొనసాగాలి. వైకుంఠపాళీ రాజకీయాలు ఇటు పార్టీకి.. అటు రాష్ట్రానికి చాలా నష్టం. ప్రతి విషయంలో తెదేపా బ్రాండ్ ఉండాలి. 2004లో తెదేపా గెలిచి ఉంటే తెలుగుజాతి, 2019లో విజయం సాధించి ఉంటే అమరావతి, రాష్ట్రం ఏ స్థాయికి వెళ్లేదో ఊహించుకోవాలి. రాజధాని కోసం రైతులు ఒక్క పైసా తీసుకోకుండా భూములు ఇచ్చారు. తెదేపాపై వారికున్న నమ్మకానికి అది నిదర్శనం. పెట్టుబడులకు రాష్ట్రం ఇప్పుడు గమ్యస్థానంగా మారింది. తెదేపా బలంగా ఉంటేనే రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు.

**సామాన్యులను చట్టసభలకు పంపిన పార్టీ**

తెలుగుజాతి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన పార్టీ ఇది. పేదలకు పట్టెడన్నం పెట్టాలని.. వాళ్లు గౌరవంగా బతకాలని ఎన్టీఆర్ అనేవారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి అనేక రికార్డులు నెలకొల్పాం. సామాన్యులను చట్టసభలకు పంపించిన పార్టీ మనది. రాష్ట్రాభివృద్ధికి దారి చూపించిన పార్టీ తెలుగుదేశం. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ఏనాడో రిజర్వేషన్లు కల్పించాం. మేం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు అనేక రాష్ట్రాలకు మోడల్‌గా మారాయి. డ్వాక్రా సంఘాలు.. అనేక రాష్ట్రాలకు రోల్‌మోడల్‌గా నిలిచాయి. మేం చేసిన పనులతో హైదరాబాద్ అత్యంత నివాసయోగ్యమైన సిటీగా మారింది. హైదరాబాద్‌ను మించిన నగరంగా అమరావతి మారుతుంది. మిగతా 2లో

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు.. పశ్చిమాసియా యుద్ధంపై ప్రధాని మోదీ



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 29)**

పశ్చిమాసియాలో గత నెల రోజులుగా కొనసాగుతోన్న యుద్ధం.. ప్రపంచవ్యాప్తంగా అనేక సవాళ్లను సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 132వ ‘మన్ కీ బాత్’ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు.

ఈ మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కీలక ఘటనలు జరిగాయని మోదీ పేర్కొన్నారు. గతంలో కోవిడ్ కారణంగా ప్రపంచమంతా అనేక సమస్యలు ఎదుర్కొందన్నారు. దాని నుంచి బయటపడిన తర్వాత.. దేశాల మధ్య కొనసాగుతోన్న యుద్ధాలు పరిస్థితులను మార్చేశాయన్నారు. ప్రస్తుతం మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత.. అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే అంశంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి ఆమోదించాలని కోరారు. 2015 అక్టోబర్ 22న ప్రధాని మోదీ, అప్పటి పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న తన చేతులమీదుగా రాజధానికి శంకుస్థాపన మిగతా 2లో

## దేశంలో భాజపా అధికారం కోల్పోతుంది



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 29)**

పశ్చిమ బెంగాల్‌ను నాశనం చేసే ప్రయత్నంలో దేశంలోనే అధికారాన్ని భాజపా కోల్పోనుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ జోస్యం చెప్పారు. పశ్చిమాసియా యుద్ధం సాకుతో కేంద్రంలోని భాజపా ప్రభుత్వం దేశంలో లాక్‌డౌన్ విధించాలని యోచిస్తోందని ఆమె ఆరోపించారు. ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (సర్) పేరుతో భాజపా ఆదేశానుసారమే ఓటర్ల పేర్లను ఎన్నికల సంఘం (ఈసీ) మిగతా 2లో

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం: టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆ పార్టీకి, నాయకులకు, కార్యకర్తలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పార్టీ శ్రేణులందరికీ ఆయన తన అభినందనలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి కూటమి ఐక్యత అత్యంత కీలకమని, ఈ స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. దివంగత నందమూరి తారక రామారావు ‘తెలుగువారి ఆత్మ గౌరవం’ అనే నినాదంతో స్థాపించిన తెలుగుదేశం పార్టీ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మిగతా 2లో

## యుద్ధ రంగంలో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,మార్చి 29)**

ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కదన రంగంలో దళాలకు కళ్లు, చెవుల మాదిరిగా ఉపయోగపడే నిఘా విమానం ఈ3-సెంట్రీపై ఇరాన్ దాడి చేసి ధ్వంసం చేసింది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. ఈ విషయాన్ని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది.యుద్ధరంగంలో ఈ3-సెంట్రీ అవాక్స్ సాధారణ విమానం కాదు. బోయింగ్-707 మోడల్‌లో మార్పులు చేసి గగనతలంలో ఓ కమాండ్ సెంటర్‌లా దీనిని రూపొందించారు. ఇది శత్రుదేశాల డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలు, ట్యాంకర్ విమానాల కదలికలను పసిగడుతుంది. 250 మైళ్ల పరిధిలో గగనతలంలో ఏం జరిగినా ఈ ఒక్క విమానమే గుర్తించగలదు. అమెరికా ఎయిర్ ఫోర్స్ కర్నల్ జాన్ వెనబల్ మీడియాతో మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో అమెరికా సామర్థ్యంపై ఈ ఘటన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంపై నిఘా ఉంచడం.. పరిస్థితిపై అవగాహన తెచ్చుకోవడంలో తమ దళాలు సమస్యలను ఎదుర్కోవచ్చని వెల్లడించారు. అమెరికా గగనతల ఆపరేషన్లకు ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్ అత్యంత కీలకం. ఇరాన్ వైపు వెళ్లే విమానాలకు గాల్లో ఇంధనం నింపడం, ఇంటెలిజెన్స్ సేకరణ, దాడుల సమన్వయం వంటివి ఇక్కడి నుంచే జరుగుతున్నాయి. వీటిల్లో ఈ3 విమానం చాలా కీలక పాత్ర పోషిస్తోంది. అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ జరిపిన దాడుల్లో మిగతా 2లో

## జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

‘విలువలు, సిద్ధాంతాలు మీడియాలో చాలా ముఖ్యం. కానీ, నేడు జర్నలిజం మారిపోయింది. మీడియా.. రాజకీయ పార్టీల చేతుల్లో ఉండటంతో విలువలు పతనమై, అత్యంత ప్రమాదకరంగా మారుతోంది’ అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పటి విలువల పునరుద్ధరణకు ప్రయత్నించాలని సూచించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయూ) 11వ జాతీయ ప్లీనరీ సమావేశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిత్యం ఉదయాన్నే పత్రికల్లో వార్తాంశాలన్నీ పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవడం తనకు అలవాటని చంద్రబాబు చెప్పారు. ‘మంచి, శాంతి, అభివృద్ధికి




జర్నలిస్టులు బాసటగా నిలవాలి. సోషల్ మీడియా నేడు అతిపెద్ద సవాలుగా మారింది. అసభ్యంగా దూషించడం, వ్యక్తిత్వ హననం, తప్పుడు వార్తలతో దుష్ప్రచారం, అయోమయానికి గురిచేయడం వంటి ప్రమాదకర ధోరణిలో వెళ్తోంది. దీన్ని అరికట్టే బాధ్యత మీపైనే ఉంది’ అని జర్నలిస్టులతో చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలో ఎమర్జెన్సీ సహా పలు సందర్భాల్లో మీడియా ప్రముఖపాత్ర పోషించిందని గుర్తుచేశారు. మిగతా 2లో

## మూలపేట పోర్టుపై వైకాపావి పచ్చి అబద్ధాలు: అచ్చెన్నాయుడు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం మూలపేటలో జరుగుతున్న పోర్టు నిర్మాణంపై వైకాపా పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. సోమవారం వైకాపా నేతలు



పోర్టును సందర్శించనున్న నేపథ్యంలో ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోటబొమ్మాళిలోని ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. మూలపేట పోర్టు పనులపై ప్రత్యేక వీడియోను విడుదల చేసి, కార్యకర్తలు, పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. అప్పట్లో అన్నింటికీ అనుకూలమైన భావనపాడులో పోర్టు నిర్మాణం కోసం తాము అనుమతులు తీసుకొచ్చే సమయంలో ప్రభుత్వం మారిపోయిందని తెలిపారు. మిగతా 2లో

## తెలుగుదేశం 44 ఏళ్ల ప్రస్థానం.. కార్యకర్తలే పార్టీకి ఊపిరి: పల్లా శ్రీనివాసరావు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను ఎదుర్కొని నిలబడటానికి కార్యకర్తల త్యాగాలే కారణమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. కార్యకర్తలే పార్టీకి ఊపిరి అని, వారి చెమట చుక్కల ఫలితంగానే నేడు పసుపు జెండా రెపరెపలాడుతోందని



కొనియాడారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు ఉద్వేగభరిత ప్రసంగం చేశారు.

**కార్యకర్తలే పార్టీకి ప్రాణం**

పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన సామాన్య కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి మిగతా 2లోం

### ఏ ఎన్నికలు జరిగినా

# విజయం తెదేపాదే కావాలి

ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని

ఇక మూడు ముక్కలాట ఉండదు.. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని. అమరావతి వ్యతిరేక శక్తులను ఇక్కడకు రాకుండా చేయాలి. బీసీలు, ఎస్సీలు, ఎస్టీల జీవితాల్లో మార్పులు తెచ్చాం. మనం విజయాలనే కాదు.. సంక్షోభాలు, సవాళ్లనూ చూశాం. ఎందరో కార్యకర్తలు ఆస్తులు పోగొట్టుకున్నారు.. త్యాగాలు చేశారు. పార్టీ కోసం ప్రాణాలర్పించిన వారి పిల్లల కోసం పాఠశాలలు పెట్టాం. హత్యలు, అరెస్టులు, అణచివేతలు.. ఇవేవీ మనల్ని అడ్డుకోలేవు. సమర్థంగా పని చేసే కార్యకర్తలకే గుర్తింపు ఉంటుంది. ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజా ప్రతినిధులు. మహిళలకు 33శాతం రిజర్వేషన్లు వస్తున్నాయి. ప్రతి అంశంలో తెదేపా ఓ బ్రాండ్‌గా మారాలి. పార్టీ బలంగా మారాలి. పసుపు జెండా ఎగురుతూనే ఉండాలి" అని చంద్రబాబు అన్నారు. అనంతరం పార్టీ కోసం కష్టపడిన పలువురు కార్యకర్తలను సీఎం సత్కరించారు.

మెడపై కత్తిపెట్టినా వెనక్కి తగ్గలేదు: లోకేశ్

ఎన్ని కష్టాలు వచ్చినా కార్యకర్తలు పార్టీ జెండా వదల్లేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. వైకాపా హయాంలో అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, మెడపై కత్తిపెట్టి బెదిరించినా వెనక్కి తగ్గలేదన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.. అనేక సంక్షేమ కార్యక్రమాలు పరిచయం చేసిన వ్యక్తి..ఎన్టీఆర్ అని అన్నారు. "తనదైన మార్కు పాలనతో రాష్ట్రాన్ని నడిపిస్తున్న వ్యక్తి సీబీఎన్. తెదేపాకి అడ్రస్ లేకుండా చేస్తామన్నారు. వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు. సీబీఎన్ ఇంటిపై, పార్టీ కార్యాలయంపై దాడికి దిగారు. చనిపోయిన కార్యకర్తల పిల్లల్ని అన్ని విధాలుగా ఆదుకుంటున్నాం. కష్టపడే కార్యకర్తను ఎప్పుడూ గుర్తిస్తాం.. గౌరవిస్తాం. అలకలు వీడాలని పార్టీ నేతలు, కార్యకర్తలను కోరుతున్నా. మీరు అలిగితే పార్టీ, రాష్ట్రం, ప్రజలు నష్టపోతారు. జగన్‌కు ఈ మధ్య క్రెడిట్ చోరీ డిజార్డర్ జబ్బు వచ్చింది. వచ్చే కంపెనీలను తానే తెచ్చానని ఆయన చెప్పుకొంటున్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాం. పార్టీ కోసం త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తు పెట్టుకోవాలి" అని లోకేశ్ అన్నారు.

వైకాపా హయాంలో రాక్షస పరిపాలన

రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తిగా జగన్ చరిత్రలో మిగిలిపోతారని భాజపా శాసనసభాపక్షనేత విష్ణుకుమార్ రాజు విమర్శించారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ శాసనసభలో శనివారం ప్రవేశ పెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. "పరిశ్రమలు, పెట్టుబడుల్ని రాష్ట్రం నుంచి తరిమేసిన ఘనత జగన్‌ది. వైకాపా ప్రభుత్వంలో రాక్షస పాలన జరిగింది. లంకలో రావణాసురుడి పాలనలోనూ అంత దుర్మార్గం జరిగి ఉండదు. అందుకే జగన్‌ను ఎవరూ నమ్మొద్దు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి. అమరావతి ప్రస్తావన వచ్చినప్పుడల్లా రాజధానికి భూములిచ్చిన రైతులను తలచుకోవాల్సిందే. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమరావతిని ఇప్పుడు సీఎం చంద్రబాబు పునర్నిర్మిస్తున్నారు. అభివృద్ధిని వికేంద్రీకరించి పరిశ్రమల్ని, పెట్టుబడులను తీసుకొస్తున్నారు" అని తెలిపారు.

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు.. పశ్చిమాసియా యుద్ధంపై ప్రధాని మోదీ

అమెరికా- ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య కొనసాగుతోన్న యుద్ధం గురించి మాట్లాడారు. గల్ఫ్ దేశాల్లో ఉంటున్న ప్రవాస భారతీయులకు సాయం అందిస్తున్న ఆయా ప్రభుత్వాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంధన సరఫరాకు కీలకమైన ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్నందున.. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం తలెత్తిందన్నారు. ఈ క్లిష్ట సమయంలో ప్రజలందరూ ఐక్యతతో ఉండాలని మోదీ పిలుపునిచ్చారు. తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని కోరారు. సంక్షోభాన్ని రాజకీయం చేస్తున్నవారికి మోదీ హెచ్చరికలు చేశారు. తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని.. ఇది 140 కోట్ల మంది ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన విషయమన్నారు. ఇక్కడ స్వార్థపూరిత రాజకీయాలకు తావు లేదన్నారు. తప్పుడు ప్రచారాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వం చేసే ప్రకటనలను మాత్రమే విశ్వసించాలని విజ్ఞప్తి చేశారు.

## కూటమి స్ఫూర్తిని మరింత బలోపేతం చేద్దాం: టీడీపీ శ్రేణులకు పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు

రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక సంచలనం సృష్టించిందని పవన్ కల్యాణ్ గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలుగా ప్రజాక్షేత్రంలో బలంగా నిలబడటం వెనుక గొప్ప పోరాట చరిత్ర ఉందని అన్నారు. పార్టీ ప్రస్థానంలో ఎదురైన ఎన్నో క్లిష్ట పరిస్థితులను, ఒడిదుడుకులను చంద్రబాబు తన అపారమైన రాజకీయ అనుభవంతో అధిగమించారని కొనియాడారు. ఆయన నాయకత్వ పటిమ పార్టీ శ్రేణుల్లో స్థైర్యాన్ని నింపిందని ప్రశంసించారు.రాజకీయ లక్ష్యాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే అజెండాగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపించిన తీరు స్ఫూర్తిదాయకమని పవన్ పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలోనూ, ప్రజా సమస్యలపై పోరాడటంలోనూ చంద్రబాబు తనదైన ముద్ర వేశారని అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కూటమి ఐక్యతతోనే సాధ్యమని స్పష్టం చేసిన పవన్ కల్యాణ్, ఈ ఐక్యతను, స్నేహబంధాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటూ ముందుకు సాగుదామని తన ప్రకటనలో పిలుపునిచ్చారు.

మొదటి పేజీ తరువాయి

## అమరావతికి చట్టబద్ధత.. అమిత్‌షాతో మాట్లాడిన వెంకయ్య నాయుడు

జరిగిన విషయాన్ని వెంకయ్య గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం అందించిన సాయం గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. 2019 తర్వాత జరిగిన పరిణామాలు, ఎదురైన ఇబ్బందులను వివరించారు. భవిష్యత్తులో అలాంటి పరిస్థితులు ఎదురుకాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంటులో బిల్లు పెట్టి ఆమోదించాలని వెంకయ్య నాయుడు కోరారు. ఈ విషయంపై అమిత్ షా సానుకూలంగా స్పందించారు. తన మంత్రిత్వ శాఖ నుంచి అన్నీ క్లియర్ అయ్యాయని, క్యాబినెట్‌లో పెట్టి ఆమోదించడం ఒక్కటే మిగిలింది అని అమిత్ షా అన్నట్లు వెంకయ్య తెలిపారు.

# దేశంలో భాజపా అధికారం కోల్పోతుంది

తొలగిస్తోందని విమర్శించారు. పశ్చిమ బర్ధమాన్‌లోని రాణీగంజ్, పురులియాలోని కాశీపుర్, రఘునాథ్‌పుర్‌లలో శనివారం ఎన్నికల ప్రచార ర్యాలీలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగోసారి అధికారం చేజిక్కించుకున్నాక తాను దిల్లీని కైవసం చేసుకునేందుకు భాజపా వ్యతిరేక పార్టీలన్నిటినీ కలుపుకొని ముందుకు సాగుతానని మమత వెల్లడించారు. రాష్ట్రంలో ఒకవేళ భాజపా అధికారంలోకి వస్తే బుల్డోజర్ సంస్కృతిని ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని బయటకు తరిమేస్తుందని హెచ్చరించారు. బెంగాల్‌కు రాష్ట్ర ప్రతిపత్తిని రద్దు చేయాలని భాజపా యోచిస్తోందన్నారు. భాజపా ఆదేశాల మేరకే రాష్ట్రంలో 1.2 కోట్ల మంది ఓటర్లను జాబితాల నుంచి తొలగించారని ఆరోపించారు. "లక్ష్మణ రేఖంటూ ఒకటి ఉండాలి. కానీ భాజపా అన్ని హద్దులూ దాటిపోతోంది" అని అన్నారు. సరైన ఓటరు జాబితా ప్రచురించని పక్షంలో ఓటు వేసేందుకు ఓటర్లందరినీ ఈసీ అనుమతించాలని డిమాండ్ చేశారు.

## యుద్ధ రంగంలో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం

ఇప్పటి వరకు 303 మంది సైనికులు గాయపడినట్లు సెంట్రల్ కమాండ్ నిన్న వెల్లడించింది. వీరిలో 273 మంది కోలుకొని తిరిగి విధుల్లోకి చేరినట్లు వెల్లడించింది. ఇరాన్ దాడులను తీవ్రం చేసిన నేపథ్యంలో అమెరికా 3,500 మంది మెరైన్లను పశ్చిమాసియా వైపు తరలించింది. యూఎస్ఎస్ ట్రిపోలీ నేడు సెంట్రల్ కమాండ్ పరిధిలోకి వచ్చి చేరింది. దీంతో ఇక్కడి నుంచి భూతల ఆపరేషన్ అమెరికా ఎలా మొదలుపెడుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

## మూలపేట పోర్టుపై వైకాపావి పచ్చి అబద్ధాలు: అచ్చెన్నాయుడు

అంత భూమి సేకరించి పరిహారం ఇవ్వలేక వైకాపా ప్రభుత్వం మూలపేట పోర్టుకు మార్పు చేసి, ఎన్నికలకు ఏడాది ముందు కొబ్బరికాయ కొట్టిందని అన్నారు. తాము అధికారంలోకి వచ్చేసరికి కేవలం 22 శాతం పనులు మాత్రమే జరిగాయని, ఇప్పుడు 75శాతం పనులు పూర్తయ్యాయని చెప్పారు.పోర్టుకు రహదారి సౌకర్యం కల్పించలేని వైకాపా నేతలకు అభివృద్ధి గురించి మాట్లాడే హక్కు లేదని విమర్శించారు. ఉప్పు భూముల సేకరణ కోసం కనీసం దరఖాస్తు చేయలేకపోయారని అన్నారు. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎన్నో ప్రయత్నాలు చేసి.. ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసి 360 ఎకరాల ఉప్పుభూమిని 99 ఏళ్లకు లీజుకు తీసుకురావడంతో పనులు జరగడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఈ 22 నెలల్లో ఏం అభివృద్ధి జరిగిందో తెదేపా శ్రేణులు దీటుగా సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. 2029 నాటికి టెక్కలి నియోజకవర్గం రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉండాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు.

## తెలుగుదేశం 44 ఏళ్ల ప్రస్థానం.. కార్యకర్తలే పార్టీకి ఊపిరి: పల్లా శ్రీనివాసరావు

గౌరవించడం టీడీపీ గొప్పతనానికి నిదర్శనమని పల్లా అన్నారు. "కార్యకర్తే అధినేత" అనే నినాదాన్ని తమ పార్టీ నిజం చేసిందని చెప్పారు. 44 ఏళ్ల ప్రస్థానంలో పార్టీ నిలబడిందంటే అది కేవలం కార్యకర్తల వల్లే సాధ్యమైందని స్పష్టం చేశారు. తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రతి కార్యకర్తకు పాదాభివందనం చేస్తున్నానని తెలిపారు. టీడీపీ కార్యకర్తల గుండెచప్పుడు లేకపోతే ఈ ఉద్యమమే లేదని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు బాటలు

1982కు ముందు రాజకీయాలు ఒక వర్గానికే పరిమితమయ్యాయని, పేదలు, రైతులు రాజకీయాల్లోకి రావాలంటే ఎగతాళి చేసేవారని పల్లా గుర్తుచేశారు. అణగారిన వర్గాల ఆవేదన నుంచి పుట్టిన ఎన్టీఆర్, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటడమే కాకుండా, సామాన్యులకు రాజకీయ అధికారాన్ని అందించారని కొనియాడారు. ఎన్టీఆర్ స్థాపించిన సిద్ధాంతాలను, ఆశయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. నీతి, నిజాయతీతో పనిచేస్తే సామాన్య కార్యకర్తకు కూడా పార్టీలో ఉన్నత స్థాయి లభిస్తుందనడానికి తానే ఒక నిదర్శనమని అన్నారు. అలాగే, తన తండ్రికి ఎన్టీఆర్, చంద్రబాబు ఇచ్చిన గుర్తింపును గుర్తుచేసుకున్నారు.

లోకేశ్ నాయకత్వం.. భవిష్యత్తుకు భరోసా

పార్టీ భవిష్యత్తు గురించి ప్రస్తావిస్తూ, యువనేత నారా లోకేశ్ నాయకత్వంపై పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారు. "మన భవిష్యత్తుకు ఎలాంటి ఢోకా లేదు. 'యువగళం' పాదయాత్ర ద్వారా తన సత్తాను ప్రపంచానికి చాటిచెప్పిన నాయకుడు లోకేశ్. మనల్ని సమర్థవంతంగా నడిపించే నాయకత్వం మనకుంది. కార్యకర్తలు అధైర్యపడాల్సిన అవసరం లేదు" అని భరోసా ఇచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను, చంద్రబాబు అనుభవాన్ని అంది పుచ్చుకుని పార్టీని ముందుకు నడిపించే సత్తా, సమర్థత లోకేశ్ కు ఉన్నాయని, పార్టీ భవిష్యత్తుకు ఆయన నాయకత్వమే శ్రీరామరక్ష అని పల్లా బలంగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు.

గత పాలనపై విమర్శలు.. భవిష్యత్ కార్యాచరణ

గత వైసీపీ ప్రభుత్వంపై పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని సంపాదించిన అవినీతి పునాదులపై జగన్ తన పార్టీని నిర్మించారని ఆరోపించారు. 'ఒక్క ఛాన్స్' అంటూ అధికారంలోకి వచ్చి ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారని, కక్ష సాధింపు రాజకీయాలతో ఎంతోమంది ప్రాణాలు తీశారని విమర్శించారు. అలాంటి అరాచక పాలనను అంతం చేసిన ఘనత టీడీపీ కార్యకర్తలదే అని అన్నారు. ఇక్కడితో ఆగిపోకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో 'స్వర్ణాంధ్ర' నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో మళ్లీ జయకేతనం ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచే సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.

# జర్నలిస్టుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

గత ప్రభుత్వంలో ప్రశ్నించే హక్కూ లేదు

మీడియా కట్టడికి వైకాపా ప్రభుత్వం జీవో 2430 తెచ్చి, ఐదేళ్లూ జర్నలిస్టులకు కనీసం ప్రశ్నించే హక్కూ లేకుండా చేసిందని చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ ప్రభుత్వంలో స్వేచ్ఛగా ఏదైనా అడిగే అవకాశమిస్తున్నాం. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉండటంతో పాటు వారికి సంబంధించిన అన్ని సమస్యలూ పరిష్కరిస్తాం. అమరావతిలో ఐజేయూ కార్యాలయానికి స్థలమిచ్చే అంశాన్ని సబ్ కమిటీకి అప్పగించి, ఓ నిర్ణయం తీసుకుంటాం. జలవనరుల శాఖకు చెందిన భూమి లీజును తగ్గించి ఇస్తాం. అర్హులైన విలేకరులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇస్తాం. జర్నలిస్టుల వెల్ఫేర్ ఫండ్‌ను పెట్టాం. ప్రమాద బీమాను పునరుద్ధరిస్తాం. మీడియాపై దాడులు జరిగితే ఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేయించే వ్యవస్థను ఏర్పాటు చేశాం' అని చంద్రబాబు వివరించారు. తమది ఎప్పుడూ జర్నలిస్ట్ ఫ్రెండ్లీ ప్రభుత్వమేనన్నారు.

వివేకా హత్య ఘటనలో నాపై తప్పుడు కథనాలు

'2019లో నేను సీఎంగా ఉండగా ఓ రోజు ఉదయాన్నే వైఎస్ వివేకానందరెడ్డి గుండెనొప్పితో చనిపోయారనే వార్త సాక్షి టీవీలో వచ్చింది. అయ్యో.. అనుకున్నా. కానీ వివేకా కుమార్తె విజ్ఞప్తి మేరకు మృతదేహానికి పోస్టుమార్టం చేయించాం. దారుణంగా హత్య చేశారని తేలింది. సాయంత్రానికల్లా టీవీ ఛానల్ పంథా మార్చేసి, నింద నాపై వేసేశారు. మరునాడు వాళ్ల పత్రికలో నా చేతిలో ఓ గొడ్డలి పెట్టిన చిత్రంతో 'నారాసుర రక్తచరిత్ర' అని తప్పుడు కథనాలు రాశారు. ఇలాంటి విపరీత పోకడలు, రాజకీయాలను నా 50 ఏళ్ల జీవితంలో ఎన్నడూ చూడలేదు' అని చంద్రబాబు ఉదహరించారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేయడం, అమరావతి ఉద్యమాన్ని అణచివేయడం వంటి సందర్భాల్లో మీడియా బాధ్యతాయుతంగా స్పందించిందని పేర్కొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమ నిధికి వినతి

ఐజేయూ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి ఐ.వి.సుబ్బారావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రమాద బీమా, సంక్షేమ నిధిని పునరుద్ధరించడంతో పాటు ఇళ్ల స్థలాలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. శనివారం ఉదయం నుంచి జరిగిన ఐజేయూ కార్యక్రమాల్లో మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, సుజనాచౌదరి, ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్, వివిధ రాష్ట్రాల ఐజేయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరేడు గ్రామంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 29)**

మండలంలోని కరేడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిర్భవ 44వ వసంతం కార్యక్రమం ఆదివారం తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రెసిడెంట్ నేలటూరి ఆదామ్ చేతుల మీదుగా జండా వందన కార్యక్రమం జరిగింది. తదుపరి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సుంకర చెంచు రామిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు, కన్నా ప్రసాదు మాజీ గ్రామ ప్రెసిడెంట్, పోలుబోయిన శ్రీనివాసులు సీనియర్ నాయకులు, మర్రిబోయిన వెంకయ్య మాజీ జిల్లా సాంస్కృతిక కార్యనిర్వహక కార్యదర్శి, మల్లవరపు వెంకట్రావు పార్టీ నాయకులు, గడ్డం నవీన్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, కరేటి గోపాల సీనియర్ నాయకులు, కొల్లి వెంకట్ రమణయ్య, కరేటి కోటేశ్వరరావు, ఓరా రమేష్ గుప్తా, ప్రళయకారి చిట్టెమ్మ, సైకం కోటేశ్వరమ్మ, మేకనబోయిన జాలమ్మ, రేకలగడ్డ బ్రహ్మయ్య, కేశవరపు శ్రీనివాసులురెడ్డి, గుమ్మడి శ్రీనివాసులు, పొడమేకల సుబ్రహ్మణ్యం, చిరుతోటి సుబ్బారావు, చలంచర్ల వెంకటేశ్వర్లు, కత్తి శివ, గంజి డేవిడ్ రాజు, హరికృష్ణ, కత్తి మహేష్ ,పోల్‌రెడ్డి, మక్కె మురళి, మక్కె శేషగిరి, కందుకూరు శ్రీనివాసులు, రామలింగం సురేష్, కరేటి ఏలియా, వాయిల వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు, కత్తి శ్రీను, పున్నెపల్లి శ్రీను, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా 11వ వార్డులో టీడీపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, మార్చి 29)**




పట్టణంలోని 11వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి నేటికి 44 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా గాంధీబొమ్మ సెంటర్ నందు ఆవిర్భావ దినోత్సవం వేడుకలు 11వ వార్డు కౌన్సిలర్ లొక్కు రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షహాన్ షా వలిచే టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. దమ్మాల జనార్దన్ పార్టీ యొక్క విశిష్టతను తెలపగా కౌన్సిలర్ లొక్కు రమేష్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి నియోజకవర్గం, వార్డు కోసం చేసిన అభివృద్ధి పనులు చేపట్టిన కార్యక్రమంల గురించి వార్డు ప్రజలకు వివరించారు. చివరగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వార్డు ప్రజలకు తిను బండారాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షహాన్ షా వలి, కౌన్సిలర్ లొక్కు రమేష్, ఎలిశెట్టి వెంకటప్ప, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జిలకర సత్యం, సాగనబోయిన రమేష్, దమ్మాల జనార్దన్, ముప్పూరి చంటి, జల్లిపల్లి కిరణ్, కొప్పు కార్తీక్, మానం పీరయ్య, మాజీ ఎంపిటిసి గర్రె శ్రీనాథ్, మురళి, శివ, ఫిరోజ్, తదితరులు జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రకాశం

మార్కాపురం

బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
30.03.26 సోమవారం


## కారణజన్ముడు ఎన్టీ రామారావు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 29)

తెలుగుదేశం పార్టీ పుట్టుకే ఒక చరిత్ర అని, పేద, బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన కారణజన్ముడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మార్కాపురం నియోజకవర్గమంతట ఘనంగా నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో ఉన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు బజార్‌లో ఏర్పాటు చేసిన మార్కాపురం నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ 44 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీని ఎంతో ముందు చూపుతో స్థాపించారని పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల అనతి కాలంలోని అధికారంలోకి తెలుగుదేశం పార్టీని తీసుకువచ్చిన (తరువాయి 4లో...)

# ఆదాయం ఫుల్.... పార్టీ కార్యక్రమాలు డల్

### ఎమ్మెల్యే కందుల ఎన్ని వర్కులు ఇచ్చినా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనని నేతలు
### మార్కాపురంలో జరిగిన సిఎం సభకు సైతం 750కి మించని అభిమానులు, కార్యకర్తలు
### రోజు రోజుకి దిగజారిపోతున్న పార్టీ ప్రతిష్ట

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తనను నమ్ముకున్న నేతలకు, గడిచిన ఎన్నికల్లో బాగా కష్టపడి పని చేశామని చెప్పుకున్న వారికి ఆయనకు చేతనైనన్ని వర్కులు కేటాయించి వారిని ఆర్థికంగా నేటికీ నిలబెడుతూనే ఉన్నారు. కానీ ఆదాయం సంపాదించుకున్న నేతలు మాత్రం కనీసం పార్టీకి సంబంధించిన ముఖ్య నేతల కార్యక్రమాలను సేతం తూతూ మంత్రంగానే చేసి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా నాయకులంతా సమిష్టిగా పని చేసి పార్టీ పరువు నిలబెట్టారు. అదే నేడు అధికారం చేపట్టడానికి ప్రధాన కారణం. అయితే అధికారం ఇలా చేతికి వచ్చిందో లేదో నాయకులు తమ పనితీరును పక్కన పెట్టి మరీ డబ్బు సంపాదించడం పైనే దృష్టి సారించారు. గడిచిన ఎన్నికల కాలంలో ఎమ్మెల్యేకు సీటు ఇవ్వవద్దని చెప్పిన నాయకులు, వేల ఓట్లతో ఎమ్మెల్యే ఓటమి ఖాయం అన్న నాయకులను సైతం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తన ఇంటి మనుషులే అనే మంచి ఆలోచనతో వారిని ఎవరినీ పక్కనపెట్టకుండా తనకు చేతనైనన్ని పనులన్నీ (కాంట్రాక్టులు, నామినేటెడ్ పదవులు) అందించారు. అయితే ఆయన ద్వారా లక్షలు సంపాదించుకున్న నేతలు కూడా నేడు ఎవరూ పార్టీ కార్యక్రమాల్లో కనీసం ఓ పది కిలోల కేక్ కొనడం కాని, పార్టీ ముఖ్య నేతలకు సంబంధించిన కార్యక్రమాలు, పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సైతం కనీసం 25 కిలోల పలావు కూడా వండించి పేదలకు పంచ లేని స్థితికి పార్టీ నేతలు వచ్చారంటే పార్టీ పై వారికి ఉన్న అభిమానం ఏ పాటిదో ప్రజలందరూ రోజు రోజుకు అర్థం చేసుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు కూడా ఖర్చు చేయలని నేతలు ఎమ్మెల్యేతో నిత్యం చర్చిస్తూ వారికి కావాల్సిన ఆదాయ మార్గాలు మాత్రం చక్కబెట్టుకుంటూనే ఉన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సైతం కేవలం ఒక చిన్న కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి కార్యక్రమాన్ని మమ అనిపించారు. పట్టుమని 100 మంది కూడా పార్టీ అభిమానులు కార్యక్రమానికి హాజరు కాలేదంటే పార్టీ పొదిలిలో ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలని కార్యకర్తలు గగ్గోలు పెడుతున్నారు. ఇదంతా ఒకెత్తయితే మొన్నటికి మొన్న మార్కాపురం జిల్లా ప్రకటించిన తర్వాత తొలి సారిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురం పర్యటనకు వచ్చారు. ఈ పర్యటనను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నాలుగు రోజులు పాటు అలుపెరగకుండా శ్రమించి జన సమీకరణ చేపట్టారు. ప్రతి మండలం నుంచి కనీసం 5000 కు తగ్గకుండా ప్రజలను, పార్టీ అభిమానులను తరలించాలని, అందుకు నాయకులు కృషి చేయాలని సమావేశాలు పెట్టి మరీ అభ్యర్థించారు. అయినా పొదిలి నాయకులు మాత్రం ఆయన వ్యాఖ్యలను పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రి పర్యటనకు పొదిలి పట్టణం నుంచి సుమారు 750 మంది లోపు హాజరయ్యారంటే పార్టీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని కార్యకర్తలు బాహాటంగానే విమర్శించారు. దీని పై ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సైతం సభ అనంతరం పొదిలి మండలం గోగినేనివారిపాలెంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన అనంతరం పొదిలి మండల నాయకుల వ్యవహారం పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అయినా నాయకుల తీరులో మాత్రం నేటికీ మార్పు లేదు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సైతం రాష్ట్ర పార్టీ కార్యాలయానికి ఫొటోలు పంపాలి కాబట్టి చేసినట్లుందని కార్యకర్తలు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా ఆదాయం సంపాదించుకుంటున్న నాయకులు పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలిపించేలా కృషి చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు. మరి ఆ విధంగా నాయకులు పని చేస్తారో లేదో కాలమే నిర్ణయించాలి మరి....!!




## బాలిక హత్య కేసులో మహిళా ముద్దాయి అరెస్ట్




(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 29)

మండల కేంద్రంలో జరిగిన బాలిక హత్య కేసులో మహిళా ముద్దాయి షేక్ బాజీబీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. త్రిపురాంతకం మండలంలోని స్థానిక సర్కిల్ కార్యాలయంలో డీఎస్పీ నాగరాజు వివరాలు ఆదివారం వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగరాజు మాట్లాడుతూ ఇటీవల కాలంలో త్రిపురాంతకంలో బాలికను తండ్రి హతమార్చిన ఘటన రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. అది చాలా దయనీయ సంఘటనగా ఆయన వర్ణించారు. రక్షించవలసిన తండ్రే కాలయముడై చంపడం నీచ సాంప్రదాయానికి దారితీసింది అన్నారు. ఈ హత్యలో ప్రధాన ముద్దాయి అయిన మోటకట్ల శివారెడ్డి కి 2వ ముద్దాయి అయిన షేక్ బాజీబీ కి కొన్ని ఏళ్లుగా అక్రమ సంబంధం ఉంది. వీరిరువురు ఒకరితో ఒకరు ఫోన్,వీడియో కాల్స్ చేస్తూ ఉండేవాడు. 20వ రోజుకు శివారెడ్డి బాజీబీ ఇంట్లో ఎవరికి కనిపించకుండా ఉన్నాడు. తిరిగి బయటకు వచ్చే క్రమంలో తన కుమార్తె అయిన తులసి వందన చూసింది. (తరువాయి 4లో...)




## టీడీపీ 44 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు చూసింది

### చంద్రబాబును అరెస్ట్ చేసి మనోధైర్యం పై దెబ్బకొట్టాలని చూశారు
### కార్యకర్తల బలంతోనే రెట్టింపు ఉత్సాహంతో అధికారంలోకి వచ్చాం
### విప్లవాత్మక మార్పులకు తెలుగుదేశం పార్టీ శ్రీకారం చుట్టింది
### 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 29)

నియోజకవర్గంలోని కామేపల్లిలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంతమాగులూరు మండలంలోని కామేపల్లికి చేరుకున్న మంత్రి గొట్టిపాటి తొలుత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్... తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ, కార్యకర్తల నిబద్ధతతో పార్టీ ముందుకు సాగుతోందని అన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును గత వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరిగినప్పటికీ, రెట్టింపు ఉత్సాహంతో పని చేసి పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చారని పేర్కొన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీగా తెలుగుదేశం పార్టీ నిలిచిందని చెప్పారు. సినీ నటుడిగా ఎన్‌టి రామారావు రాజకీయాల్లోకి వచ్చినప్పుడు చాలా మంది విమర్శించినప్పటికీ, ఆయన రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. పేదల కోసం పక్కా ఇళ్లు నిర్మించడం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం (తరువాయి 4లో...)

**44 ఏళ్ల నుంచి జెండాను మోస్తూ....**

**పార్టీకి రక్షణగా నిలిచింది కార్యకర్తలే**

**తెలుగు ప్రజల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలిచిపోయారు**

**రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**

**20 నెలల పాలనలోనే కొండపి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు**

**కొండపి నియోజకవర్గంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**కార్యక్రమంలో మంత్రులు డాక్టర్ స్వామి, బీసీ జనార్ధన్‌రెడ్డి, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య**

## తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశ పతాకం

(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 29)

తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశ పతాకం, తెలుగుదేశం పార్టీ సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గంలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టంగుటూరు మండలం బాపూజీ కాలనీ, కాకుటూరివారిపాలెం, టంగుటూరు, జరుగుమల్లి మండలం చిర్రికూరపాడు, పచ్చవ గ్రామాల్లో జరిగిన టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్ధనరెడ్డి, మ్యారిటైమ్ బోర్డు చైర్మన్



# టీడీపీ 44 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు చూసింది





గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఎన్టీఆర్ చేపట్టారని తెలిపారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని చెప్పారు. ప్రభుత్వ చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడం నాయకుల బాధ్యత అని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అయితే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రం కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులను తానే చేశానని అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. "మాట తప్పం, మడమ తిప్పం" అని చెప్పి అధికారంలోకి వచ్చిన వారు, ఆ మాటలను నిలబెట్టుకోలేకపోయారని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు చెప్పిన విధంగా సూపర్ 6 లోని ప్రతీ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చుతోందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పింఛన్ ను రూ. వెయ్యి పెంచారని గుర్తు చేశారు. చదువుకునే ప్రతీ పిల్లవాడికి తల్లికి వందన పథకం ద్వారా రూ. 15 వేల ఇస్తున్నామని పేర్కొన్నారు. మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలీండర్లు ఇవ్వడంతో పాటు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. ఆర్థిక సౌలభ్యం రాగానే రాష్ట్ర వ్యాప్తంగా కొత్త పింఛన్లు ఇస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా పీఎం సూర్యఘర్ పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి (ఏప్రిల్ 5) నుంచి అంబేద్కర్ జయంతి (ఏప్రిల్ 14) లోపు, ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కనీసం 2 వేల పీఎం సూర్యఘర్ సోలార్ కనెక్షన్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా కరెంటు చార్జీలు పెంచలేదని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ప్రజలపై భారం పడకుండా విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ. 4కు తగ్గించాలని, తద్వారా విద్యుత్ సంస్థల అప్పులను తగ్గించి ఆర్థిక స్థిరత్వం తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అద్దంకిలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పర్యటనలో భాగంగా.. కామేపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. మొత్తం 37 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేసి, వారి విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించారు. నియోజకవర్గంలో విద్యను ప్రోత్సహించడంలో భాగంగా ఇప్పటివరకు 10,450 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజేసినట్లు మంత్రి తెలిపారు. ఏప్రిల్ 15లోపు మొత్తం నియోజకవర్గంలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే డ్రైవింగ్ నేర్చుకున్న దివ్యాంగులకు ట్రై స్కూటీలను కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు కామేపల్లి పాఠశాలకు వాటర్ ప్లాంట్ మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక తెలుగుదేశ పతాకం













దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం సిసి రోడ్లు డ్రైయిన్లు, స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు కార్యాలయంతో పాటు పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. 25 స్వయం సహాయక బృందాలకు రూ. 5 కోట్ల రుణం చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ 44 ఏళ్ల నుంచి పార్టీ జెండాను మోస్తూ, పార్టీకి రక్షణగా నిలిచింది కార్యకర్తలే. దేశంలో ఎన్నో రాజకీయ పార్టీలు అవతరించి అదికొద్ది కాలంలోనే అంతరించిపోయాయి. కానీ 44 ఏళ్ల నుంచి మన పసుపు జెండా రెపరెపలాడుతోంది అంటే దానికి కారణం కార్యకర్తలే. తెలుగుదేశం పార్టీ సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. పేదలకు కూడు, గూడు, గుడ్డ, మహిళలకు ఆస్తిలో సమాన వాటా, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు టీడీపీ ఘనతే. అన్న ఎన్టీఆర్ ఆశయాల కనుగుణంగా చంద్రబాబు నాయుడు, లోకేష్ కార్యకర్తలకు పెద్దపెట్టవేస్తూ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా చెప్పిన హామీలన్నీ అమలు చేస్తున్నాం. 20 నెలల పాలనలోనే కొండపి నియోజకవర్గంలో రూ.42 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు, రూ.60 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లు నిర్మాణం చేశాం. పాలేరు నదిపై సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణం కోసం రూ.163 కోట్ల నిధులు తీసుకొచ్చాం. రూ.10 కోట్లతో హిందూ దేవాలయాల్లో అభివృద్ధి పనులు చేశాం. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడికి ప్రజలంతా అండగా నిలబడాలని మంత్రి స్వామి అన్నారు.

# కారణజన్ముడు ఎన్టీ రామారావు



ఘనత డాక్టర్ నందమూరి తారక రామారావుదేనని కొనియాడారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని బలోపేతం చేసి తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల, అన్ని వర్గాల పార్టీగా తీర్చిదిద్దారని కొనియాడారు. రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి జోడు గుర్రాలతో రాష్ట్రాన్ని ఉన్నత పదంలో నారా చంద్రబాబునాయుడు తీసుకు వెళుతున్నారని అన్నారు. వెనుకబడిన మార్కాపురం జిల్లాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు నారా లోకేష్ బాబు సహకారంతో భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు. అనంతరం నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను సన్మానించారు. అంతకు ముందు కంభం బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మార్కాపురం జనరల్ హాస్పిటల్‌లో రోగులకు తెలుగుదేశం పార్టీ నాయకులు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.



## బాలిక హత్య కేసులో మహిళా ముద్దాయి అరెస్ట్

అది గమనించిన శివారెడ్డి అక్కడికి వెళ్లిన విషయం ఎక్కడ తన భార్యకు చెపుతుంది అనే భయంతో పథకం ప్రకారం ఆమెను హతం చేయాలి అనుకున్నాడు. 26వ తేదీ ఉదయం 5 గంటల సమయంలో తాత వద్ద ఆరుబయట నిద్రిస్తున్న వందనను ఎత్తుకెళ్లి అరవకుండా నోట్లో గుడ్డలు కుక్కి గట్టిగా కళ్ళు పట్టుకొని ఛార్జింగ్ వైర్, ఇనుప స్ప్రింగ్ తీగతో వందన మెడకు చుట్టి రోకలి బండతో కొట్టి చంపారు. చంపిన బాలికను మంచం కింద దాచి ఉంచారు. బాలిక కనిపించడం లేదని ఆందోళనతో వందన తల్లి పోలీసులకు పిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పక్కనే ఉన్న బాజీ బీ ఇల్లు తాళం వేయడంతో అనుమానం వచ్చి పోలీసులు తాళాలు పగులగొట్టగా మంచం కింద శవమై పడివుంది. అప్పటికే బాజీబీ, శివారెడ్డి పరారీలో ఉన్నారు. పోలీసులు గాలిస్తూ ఉండగా ఆదివారం బాజీబీ చాకచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తు బృందంలో వున్న సిఐ అస్సాన్, ఎస్ఐ శివరామయ్య, పోలీసు సిబ్బందిని మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అభినందించినట్లు డీఎస్పీ నాగరాజు తెలిపారు. విలేకరుల సమావేశంలో సిఐ అస్సాన్, ఎస్ఐ శివరామయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## పేదల ఆరోగ్య ప్రదాత సీఎం సహాయనిధి

ఎమ్మెల్యే ఏలూరి

67 మందికి రూ.28.96 లక్షల చెక్కుల పంపిణీ

దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లు



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మార్చి 29)

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన 67 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.28,96,506 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థికంగా బలహీన వర్గాలకు అత్యవసర వైద్య సేవలు అందేలా సీఎం సహాయనిధి గొప్ప ఆదరణ పొందుతోందన్నారు. ఖరీదైన వైద్యం పొందలేని పేదలకు ఈ పథకం జీవనాధారంగా మారిందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు కుటుంబాలకు తన సిఫారసుతో సహాయం అందడం సంతోషకరమని పేర్కొన్న ఆయన, ప్రజలకు అవసరమైన ప్రతి సహాయాన్ని అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని చెప్పారు.కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రైసైకిళ్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ వాహనాలు వారి రోజువారీ జీవనాన్ని సులభతరం చేసి స్వయం ఆధారతకు దోహదం చేస్తాయని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ బాబు గారి సూచన మేరకు 23 వ డివిజన్ పరిధిలోని పాత కూరగాయల మార్కెట్ వద్ద జెండా ఆవిష్కరణ చేసి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. వెనకబడిన వర్గాల సంక్షేమ కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షులు ఆర్ల వెంకటరత్నం. డివిజన్ ప్రెసిడెంట్. పల్లేటి పవన్ కుమార్. ఐటిడిపి నాయకులు గోపు ఆంజనేయులు, కే హనుమంతరావు. ఎస్‌కె అన్వర్, ఎస్‌కె మున్నా, వీరస్వామి, హరిబాబు, బూత్ కన్వీనర్లు రాము, ఆశ్రిఫ్, సిద్దు కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# కందుకూరులో వైసీపీకి ఇక చోటులేదు 2029 లోనూ టిడిపిదే విజయం



**కార్యకర్తల సంక్షేమానికే తొలి ప్రాధాన్యత**
**సిఎం అయ్యే అర్హతలన్నీ లోకేష్‌కి ఉన్నాయి**
**జగన్ బుద్ధి మారదని ప్రజలకు అర్థమైంది**
**టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఇంటూరి**
**పార్టీ ఆఫీసులో జెండా ఆవిష్కరణ, సీనియర్ కార్యకర్తలకు సన్మానం**







**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 29)**

కందుకూరు నియోజకవర్గంలో పెద్దఎత్తున జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమంపట్ల ప్రజలు పూర్తిసంతృప్తితో ఉన్నారని, ఇక్కడ ఇక వైసిపి గెలిచే పరిస్థితి లేదని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కందుకూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఆనాడు స్వర్గీయ ఎన్టీఆర్ టిడిపిని స్థాపిస్తే, చంద్రబాబు ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ పార్టీని బలమైన శక్తిగా తయారు చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు అన్నారు. వారిద్దరి బాటలో నడుస్తూ అటు రాష్ట్ర అభివృద్ధికి, ఇటు కార్యకర్తల సంక్షేమానికి లోకేష్ ముందడుగు వేస్తున్నారని, ముఖ్యమంత్రికి కావలసిన అర్హతలన్నీ ఆయనలో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే లోకేష్‌ని ముఖ్యమంత్రిగా చూస్తామన్న కోరిక అందరిలోనూ ఉందన్నారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీ తీర్మానం చేసిన విషయాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. అమరావతిపై అభిప్రాయం చెప్పకుండా, అసెంబ్లీకి రాకుండా, జగన్మోహన్ రెడ్డి బెంగళూరుకు పారిపోయాడని ఎమ్మెల్యే విమర్శించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్... ముగ్గురి సారధ్యంలో రాష్ట్రం తిరుగులేని శక్తిగా మారిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా చేసి, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడని ఎమ్మెల్యే విమర్శించారు. అన్ని ప్రాంతాలకు, అన్నివర్గాలకు జగన్ చేసిన అన్యాయాన్ని ప్రజలు ఇంకా మరిచిపోలేదని ఎమ్మెల్యే ఇంటూరి చెప్పారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక, ప్రతి విషయంలోనూ బురద చల్లడం వైసీపీ నేతలకు అలవాటుగా మారిందన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను నారా లోకేష్ గారు కంటికిరెప్పలా కాపాడుకుంటున్నారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంతో పాటు రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా కష్టపడుతున్నారని, ప్రజల్లో ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని అన్నారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా... కందుకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనకడుగు వేసే ప్రసక్తి లేదని ఎమ్మెల్యే నాగేశ్వరరావు స్పష్టం చేశారు. అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ప్రజలంతా కూటమిపాలన పట్ల సంతోషంగా ఉన్నారని, నియోజకవర్గంలో వైసిపి మళ్లీ అధికారంలోకి వచ్చే సమస్య లేదని కుండబద్దలు కొట్టారు. 2029 ఎన్నికల్లో మళ్లీ ఇక్కడ టిడిపి విజయం సాధించడం ఖాయమని, తన విజయాన్ని ఎవరు ఆపలేరని నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. తన గెలుపుకోసం కష్టపడ్డ నేతలు, కార్యకర్తలు అందరూ తనకు ముఖ్యమేనన్న ఎమ్మెల్యే ఇంటూరి.... వారికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో, కందుకూరు నియోజవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా ప్రజల ముంగిటకు చేర్చాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుదీర్ఘకాలం పార్టీకి సేవలందించిన రాచగర్ల సుబ్బారావు(ఉలవపాడు) మండల అధ్యక్షులు), కొచ్చెర్ల శ్రీను(కందుకూరు), షేక్ నజీర్ (కందుకూరు), కొత్త వెంకటేశ్వర్లు (కందుకూరు), లంకెనపల్లి బాలబ్రహ్మచారి (కందుకూరు), కందగడ్ల సత్యం (వీరేపల్లి), వంకాయలపాటి మాల్యాద్రి (వి ఆర్ కోట), మేకపోతుల రాఘవయ్య (గుడ్లూరు), యడ్లపల్లి వెంకట నరసింహం(పలుకూరు), రెబ్బవరపు మాల్యాద్రి (కొండికందుకూరు), చెరువుపల్లి మాల్యాద్రి (చుండి), బెంజిమన్ (పోకూరు), షేక్ నాయబ్ రసూల్ (పెదపవని), ఈదర వెంకట రమణమ్మ (కందుకూరు), బత్తిన ఆదెమ్మ (కందుకూరు), జొన్నలగడ్డ రమణమ్మ (గుడ్లూరు) లను ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. అలాగే సోషల్ మీడియా విభాగంలో చురుకుగా సేవలందిస్తున్న మోతుకూరి చినపర్వతాలు (చినపవని), షేక్ మున్నా (నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు), కందుకూరుకు చెందిన చుండూరి శ్రీను, ముప్పవరపు వేణు, అత్తంటి శివకృష్ణ, భవనాసి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, మచ్చా మనోహర్, నాదెండ్ల మధు, నల్లూరి సూర్యనారాయణ, జక్కుల శ్రావణ్, మధిర బ్రహ్మరూప్ లను కూడా ఎమ్మెల్యే సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, మాదాల లక్ష్మీనరసింహం బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ సీనియర్ నేతలు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్లమెంట్ ఉపాధ్యక్షుడు ఉన్నం వీరాస్వామి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, ఏపీఈడబ్ల్యూఐడి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, రాష్ట్ర ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రూబీ, మద్దసాని మహేంద్ర, పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, నియోజకవర్గ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షురాలు పువ్వాడి మౌనిక, పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముచ్చు లక్ష్మీరాజ్యం, నియోజకవర్గంలోని పార్టీ సీనియర్ నేతలు, అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, పట్టణంలోని వార్డు అధ్యక్షులు, నాయకులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేతిపని, హృదయపూర్వక సేవ, అంకితభావంలో హుస్సేన్ పీరా ప్రత్యేక గుర్తింపు



**ఘనంగా టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)**

కంభం పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గిద్దలూరు నియోజకవర్గం పదవ యూనిట్ ఇంచార్జ్ సయ్యద్ నూరుల్లా ఖాద్రి తండ్రి, టిడిపి సీనియర్ నాయకుడు సయ్యద్ హుస్సేన్ పీరా ఇంటివద్ద జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలను కాపాడుకోవడం నాయకుల బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, అమరావతి నిర్మాణం పూర్తి కావాలంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం అవసరమని తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా జరుగుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది హుస్సేన్ పీరా సేవా తపన నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుంచి టిడిపిలో ఉన్న ఆయన, తన స్వహస్తాలతో చెక్కలు, ప్లాస్టిక్ పైపులతో పార్టీ గుర్తులను తయారు చేస్తూ ప్రతి కార్యక్రమానికి పంపించడం విశేషం. ఈ వేడుకలో కూడా ఆయన తయారు చేసిన టిడిపి గుర్తులను కార్యకర్తలకు ఉచితంగా పంపిణీ చేశారు. పార్టీకి అంకితభావంతో సేవలు అందిస్తున్న హుస్సేన్ పీరా సేవలను కార్యకర్తలు అభినందించారు.





# అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టు ఒకరు అరెస్ట్

**కారు, రెండు బైకులు, బంగారు గొలుసు స్వాధీనం**



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 29)**

అంతర్ జిల్లా దొంగల ముఠా గుట్టురట్టైంది. ఇటీవల గోపవరం మండలంలోని శ్రీనివాసపురంలో ఓ వృద్ధురాలిని కత్తితో బెదిరించి బంగారు గొలుసు దోచుకున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో కీలక నిందితుడిని అరెస్ట్ చేసి, చోరీ సొత్తుతో పాటు నేరానికి ఉపయోగించిన కారు, రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ఎస్.ఐ ఎం. రంగారావు నేతృత్వంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పై చోరీకి పాల్పడిన నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో 29 మార్చి సాయంత్రం గోపవరం మండలం ద్వారకనగర్ సమీపంలోని గరుడయ్య సత్రం వద్ద అనుమానాస్పదంగా ఉన్న షైక్ ఈసు మీరా వల్లి (23)ని అదుపులోకి తీసుకుని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో నిందితుడు గతంలో దొంగతనం కేసులో జైలుకు వెళ్లినట్లు, అక్కడ మజీద్, అంజిరెడ్డి, వెంకటేశు అనే నేరస్థులతో కలిసి ముఠాగా ఏర్పడి పండుగల సమయంలో జనసమ్మర్థం ఉన్న ప్రాంతాల్లో మహిళలను లక్ష్యంగా చేసుకుని దోపిడీలు చేయాలని పథకం వేసుకున్నట్లు బయటపడింది. ఈ గ్యాంగ్ ముందుగా పలు ప్రాంతాల్లో బైకులను దొంగిలించి, అనంతరం శ్రీనివాసపురంలో వృద్ధురాలిని, ఆమె కుమారుడిని కత్తులతో బెదిరించి సుమారు రూ.2.5 లక్షల విలువైన బంగారు గొలుసును దోచుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**స్వాధీనం చేసిన సొత్తు:**

సుమారు 18 గ్రాముల బరువున్న బంగారు గొలుసు. నేరానికి ఉపయోగించిన వోక్స్‌వ్యాగన్ పోలో కారు. హోండా యూనికార్న్, హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనాలు. బెదిరింపులకు ఉపయోగించిన కత్తి. ఈ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మిగిలిన ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

త్వరితంగా కేసును ఛేదించిన బద్వేలు రూరల్ సీఐ నంద్యాల కృష్ణయ్య, ఎస్ఐలు రంగారావు, సూర్యనారాయణరెడ్డి, సిబ్బందిని మైదుకూరు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ అభినందించారు.

# టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ





**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, మార్చి 29)**

నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ స్థాపకుడు ఎన్ టి రామారావు ఆశయాలను స్మరించుకుంటూ నాయకులు, కార్యకర్తలు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్, యువ నాయకుడు కొనిరెడ్డి రితిష్ రెడ్డి ఆదేశాల మేరకు 18వ వార్డు పరిధిలో 235 బూత్ ఇన్‌చార్జ్ బద్వేలు శివకుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఘనంగా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు వల్లంపాటి వెంకటసుబ్బయ్య, కొనకొండు రామయ్య, కత్తెరగండ్ల నాగమణి, బద్వేలు వెంకటసుధ, గోపవరం జయమ్మ, సన్నమేళం సుబ్బమ్మ, బద్వేలు వెంకటసుబ్బమ్మ, బద్వేలు యశ్వంత్, బద్వేలు కృష్ణయ్య, బద్వేలు సాయికుమార్, బి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.పార్టీ మరింత బలపడేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

షణ్ముఖ
# వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# ప్రతి మండలానికి టీడీపీ అబ్జర్వర్
## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 29)**

ప్రతి మండలానికి టీడీపీ పార్లమెంటు నుండి ఒక అబ్జర్వర్‌ను నియమించనున్నట్లు జిల్లా టీడీపీ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో టిడిపి పార్లమెంటు కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు టీడీపీ అభ్యర్థులు, మద్ధతుదారులు గెలవాలన్నారు. అందుకు గ్రామస్థాయిలో అబ్జర్వర్లు నాయకులను సమన్వయం చేసుకుని పార్టీ గెలుపుకు కృషి చేస్తారన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ అన్ని వర్గాల ప్రజలు టిడిపికి మద్ధతుగా నిలిచేందుకు నాయకులు, అబ్జర్వర్లు పని చేయాల్సి ఉంటుందన్నారు. పార్లమెంటు కమిటీలోని సభ్యులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చేందుకు సమావేశం తీర్మానించింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్ళినపుడు అధికారుల వద్ద గుర్తింపు కోసం ఈ కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు. వచ్చే పార్లమెంటు కమిటీ సమావేశం కనిగిరిలో కాకుండా వేరే నియోజకవర్గంలో నిర్వహించాలని జిల్లా అధ్యక్షులు సూచించినట్లు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు చీకటి వెంకట సుబ్బయ్య తెలిపారు. సమావేశానికి ముందు టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని అమరావతి గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టిఆర్ పేదలకు పింఛన్, రూపాయికే కిలో బియ్యం, చేనేత వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్ పెట్టి పేద ప్రజల గుండెల్లో నిలిచిన ఎన్‌టిఆర్‌ను తెలుగు జాతి ఉన్నంత వరకు ఎవరూ మరువలేరని జిల్లా టిడిపి అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పార్టీ జండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన సీనియర్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, ఫిరోజ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, బొల్లా నరసింహారావు, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, రమేష్, రామయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, షేక్ షరీఫ్, మూలె బ్రహ్మారెడ్డి, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.






# కనిగిరికి అడిషనల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నరసారెడ్డి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, మార్చి 29)**

కనిగిరి కి అడిషనల్ కోర్టు మంజూరైనట్లు నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్చాల ఆది నరసారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 56 అడిషనల్ కోర్టులు మంజూరు కాగా వాటిలో కనిగిరి ఒకటి అన్నారు. అడిషనల్ కోర్టు ఏర్పాటుకు సంబంధించి కోర్టు భవనం కోసం న్యాయమూర్తులు పరిశీలించాల్సి ఉందన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని మూడు మండలాలకు ప్రస్తుత కోర్టు ద్వారా న్యాయ సేవలు అందుతున్నాయి. అడిషనల్ కోర్టు పరిధిలోకి మిగతా మూడు మండలాలు రానున్నట్లు ఆయన తెలిపారు. బార్ అసోసియేషన్ ద్వారా న్యాయవాదుల అభ్యున్నతికి పాటుపడతామన్నారు. ఏ న్యాయవాదికి చిన్న సమస్య వచ్చినా తాను ముందుంటానన్నారు. గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పని చేసిన అనుభవం నరసారెడ్డికి ఉంది. రెండో పర్యాయం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నరసారెడ్డిని సీనియర్ న్యాయవాదులు షేక్ అబ్దుల్ గఫార్, రామన తిరుపతిరెడ్డి, తదితరులు అభినందించారు.

# అంగన్వాడీ పోస్టుల దరఖాస్తులకు ఆహ్వానం

**(షణ్ముఖ వెలుగు, గోపవరం, మార్చి 29)**


బద్వేలు ఐసీడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలోని అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని అంగన్వాడీ సీడీపీవో ఇన్చార్జి సుబ్బలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బద్వేలు, బి కోడూరు, గోపరం, అట్లూరు మండలాలకు గాను అంగన్వాడీ వర్కర్లు 3, హెల్పర్లు 10 పోస్టులకు గాను దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ నెల 13వ తేది చివరి తేది కాగా, అదే నెల 23వ తేది ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో ఈ ఇంటర్వ్యూ ఉంటుంది. వివవరాలకు కడప.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# టీడీపీ జెండాను ఆవిష్కరించిన నల్లబోతుల



**(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 29)**

44వ తెలుగుదేశం పార్టీ అవిర్భవ దినోత్సవం సందర్భంగా పామూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో పేద ప్రజలకు మంచి చేసే ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశంపార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు సారథ్యంలో మండలం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు మోటకట్ల శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల మాజీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఆదివారం టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్‌టి రామారావు ఆత్మగౌరవ నినాదంతో తెలుగువారికి కొత్త దిశ చూపించారని, ఆయన నాయకత్వంలో పార్టీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించింది. సాధారణ ప్రజల కోసం రాజకీయాలను సేవగా మార్చిన మహానేత ఎన్టీఆర్. నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీకి ఆధునిక దృక్పథాన్ని తీసుకువచ్చారు. అభివృద్ధి, సాంకేతికతలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్న నాయకుడు చంద్రబాబు అని, ఎన్టీఆర్ వేసిన బాటలో చంద్రబాబు పార్టీని మరింత బలపరిచారాని, ప్రజల సంక్షేమం కోసం ఇద్దరు నాయకులు చేసిన సేవలు చిరస్మరణీయం. తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రయాణం ప్రజా ఆశయాల ప్రతిబింబమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అంబేద్కర్ కాలనీ తెలుగు యువత, తదితరులు పాల్గొన్నారు.

# 35వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**



35వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమమును, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, దామచర్ల జనార్దన్ ఆదేశాల మేరకు, నందమూరి అభిమాన సంఘం అధ్యక్షుడు గోగినేని రామారావు, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి, నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ, ప్రకాశం జిల్లా కమ్మ సేవా సంఘం అధ్యక్షులు, మండవ మురళీకృష్ణ చిత్రపటానికి పూలమాల తొమ్మిదో క్లస్టర్ ఇంచార్జి పాటిపండ్ల వెంకటేశ్వర్లు, ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు కేక్ కటింగ్, మండవ మురళీకృష్ణ, మారెళ్ల నాగలిగేశ్వరావు, కామరాజు గడ్డ కుసుమకుమారి, పార్లమెంట్ కార్యదర్శి గార్లపాటి శ్రీనివాసరావు, ఎస్‌ఏటి రాజేష్, డివిజన్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమంలో రామారావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం -ప్రజలే దేవుళ్ళు అని నమ్మే తెలుగుదేశం పార్టీ కుటుంబంలో భాగ్యస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానన్నారు. తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టిన నా పార్టీ కోసం. తెలుగు జాతి సమగ్ర అభివృద్ధి కోసం అంకితభావంతో నిరంతరం కృషి చేస్తాను రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదబడుగు బలహీనవర్గాల సంక్షేమమే నా ద్వేయం కుల మత ప్రాంత భేదాలకు అతీతంగా సేవ అందిస్తాను. దేశ సమగ్రత కాపాడటం నా బాధ్యతగా భావిస్తాను. క్రమశిక్షణ విలువలతో కూడిన రాజకీయాలకు అంకితం అవుతాను, సిద్ధాంతాలను అనుసరిస్తూ తెలుగుదేశం పార్టీ బలోపితానికి నిస్వార్ధంగా కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయుచున్నాను అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బూతు కన్వీనర్, మల్లిపెద్ది నాగేశ్వరరావు, సిరిగిరి వెంకటరావు, గుండెబొమ్మ వెంకట్రావు, నాగేశ్వర నాయక్, కాకర్ల అంజయ్య, మాకినేని హరిబాబు, మాకినేని వెంకటేశ్వర్లు ,కాకర్ల రవితేజ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.



# బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 29)**

కందుకూరు ఆర్టీసీ డిపో నుంచి వివిధ ప్రాంతాలకు కొత్తగా నడపబోతున్న 5 బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ప్రారంభించారు. కందుకూరు నుండి గుంటూరుకు టుస్టార్ సర్వీసులు 3, కందుకూరు నుంచి గుడ్లూరు, భీమవరం ఉలవపాడు మీదుగా హైదరాబాద్ బిహెచ్ఇఎల్ వరకు ఒకటి, కందుకూరు నుండి విశాఖపట్నంకు మరొక సర్వీసును ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా కొత్త బస్సు సర్వీసులను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు చెప్పారు. అలాగే కందుకూరు డిపో పరిధిలో... కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులు తీసుకువచ్చేలా సంబంధిత మంత్రితో మాట్లాడతానని తెలిపారు. పలు గ్రామాలకు నడుస్తున్న బస్సు సర్వీసులు, కొత్తగా నడపాల్సిన సర్వీసులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో డిఎం ఆర్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, ముచ్చు లక్ష్మీరాజ్యం, పార్వతి, చుండూరి శ్రీనివాసులు, మేడా మల్లికార్జున, గుమ్మా శివ, మచ్చా మనోహర్, అత్తింటి శివకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, భవనాసి వెంకటేశ్వర్లు, చుంచు వేణు శ్రావణ్, శివరామకృష్ణ, దారం విజయ్, యూనియన్ నాయకులు నల్లూరి సుబ్బారావు, శివకృష్ణ, డివై కొండలు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుడి స్వరమై ఆవిర్భవించిన పార్టీ తెదేపా

## ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు
## తెలుగువారి గుండె చప్పుడు...పసుపు జెండా
## పర్చూరుని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుతా
## కార్యకర్తలే నా బలం...బలగం
## కార్యకర్తలతో భోజనం చేసిన ఎమ్మెల్యే ఏలూరి
## ఘనంగా తెలుగుదేశం పార్టీ 44 వసంతాల వేడుక








**(షణ్ముఖ వెలుగు, మార్టూరు, మార్చి 29)**

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ సామాన్యుడి స్వరమై ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పర్చూరు, ఆదివారం: తెలుగువారి గుండె చప్పుడు, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఏలూరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్‌ను ఎమ్మెల్యే, పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులను సన్మానించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ,"తెలుగుదేశం పార్టీ అనేది కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదు, సామాన్యుడి స్వరంగా ఆవిర్భవించిన మహత్తర ఉద్యమం" అని పేర్కొన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో గర్వంగా చాటిచెప్పిన మహానీయుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల ద్వారా సామాన్య ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన దూరదృష్టి నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ఆయన వేసిన బాటలోనే నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. యువతను రాజకీయాల వైపు ఆకర్షించేలా నారా లోకేష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. "ఎన్ని కష్టాలు వచ్చినా పసుపు జెండాను గుండెల్లో పెట్టుకుని కాపాడుతున్న కార్యకర్తలే పార్టీకి అసలైన బలం, బలగం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చంద్రబాబు ఆశీస్సులతో ప్రజలు తనను మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించి 14 ఏళ్లుగా సేవ చేసే అవకాశం కల్పించారని, ఆ కాలంలో నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేశానని పేర్కొన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. గతంలో ఆగిపోయిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా శక్తివంచన లేకుండా పని చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి దిక్సూచి లాంటిదని కొనియాడిన ఎమ్మెల్యే, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆకాంక్షించారు. తెలుగువారు గర్వంగా జరుపుకునే పండుగలలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఒకటని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ, మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి , నాయుడు హనుమంతరావు ,పోద వీరయ్య, కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు మాలంపాటి సత్యనారాయణ, కారుమంచి కృష్ణ, షేక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## చినమనగుండంలో ఘనంగా శ్రీరామ వేడుకలు







**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 29)**

మండలంలోని చినమనగుండం గ్రామంలో పట్టాభి రామస్వామి వేడుకలు ఆదివారం ఘనంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా పట్టాభిరామస్వామి సీతా సమీతుడై పలు వాహనాలపై పురవీధుల్లో ఊరేగారు. గురువారం మొదటి రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం స్వామి వారికి పానక బండ్లు, అదే రాత్రి స్వామి వారిని అనంత వాహనంపై గ్రామోత్సవంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ రోజు శనివారం అన్న సమారాధన గరుడవాహన సేవ నిర్వహించారు. శ్రీరామ వేడుకల్లో భాగంగా చివరి రోజు ఆదివారం సీతారామ చంద్రుడు రథంపై పురవీధుల్లో వందలాది మంది భక్తజనుల మధ్య ఊరేగారు. స్వామివారికి భక్తులు వారు కాయ కర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు.

## మహాసభ బిల్డింగ్ నిర్మాణానికి రూ.6 లక్షల విరాళం ప్రకటించిన వామ్ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ



**(షణ్ముఖ వెలుగు, కర్నూలు, మార్చి 29)**

కర్నూలు జిల్లాలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షుడు ఇల్లూరి లక్ష్మయ్య, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ గౌరవాధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్‌లను వామ్ రాష్ట్ర అధ్యక్షులు దేవతి భగవన్నారాయణ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దేవతి భగవన్నారాయణ విజయవాడలో కట్టుబడి జరుగుతున్న మహాసభ భవన నిర్మాణానికి తన వంతుగా రూ.6 లక్షలు ఆర్యవైశ్య నాయకులందరి సమక్షంలో ప్రకటించారు. అందుకు గాను దేవతి భగవన్నారాయణను వామ్ రాష్ట్ర మహాసభ నాయకులు, డిబిఎన్ రచ్చబండ మిత్రులు, ఆర్యవైశ్య జర్నలిస్టులు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

# మా స్థలాన్ని కబ్జా చేసి బెదిరిస్తున్నారు

## న్యాయం చేయాలని అధికారులను కోరితే
## అట్రాసిటీ కేసు పెట్టిస్తావని బెదిరిస్తున్నారు
## లక్షలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు
## ఉన్నతాధికారులకు చెప్పిన ఫలితం లేదు
## భూ కబ్జాకోరులు, అవినీతి అధికారుల చెర నుండి మా భూమిని కాపాడండి
## మర్రిచెట్లపాలెంలో భూకబ్జాపై బాధితుడి ఆవేదన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

చీమకుర్తి మండల పరిధిలోని మర్రిచెట్ల పాలెం గ్రామ సర్వే నెంబర్196/2,196/3,196/4,198/11 లో గల 318 గదుల స్థలాన్ని భూ కబ్జాదారులు, అవినీతి అధికారుల చెర నుండి కాపాడాలని పొదిలి మండలం దేవరపాలెం గ్రామానికి చెందిన పెండెల వెంకటసుబ్బయ్య మీడియా ముందు వాపోయారు. ఒంగోలులోని ఎంసీఏ భవన్లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వెంకటసుబ్బయ్య మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో బయట వ్యక్తులు నుండి తమ తండ్రి భూమిని కొనుగోలు చేశారన్నారు. ఆ స్థలంలో మా తమ్ముడు గ్రానైట్ ఫ్యాక్టరీని నిర్వహించారు అన్నారు. అయితే గత కొంతకాలంగా గ్రానైట్ వ్యాపారం సక్రమంగా లేని కారణంగా ఫ్యాక్టరీని మూసి వేయడం జరిగింది అన్నారు. అయితే కొందరు భూ బకాసురులు కన్ను తమ భూమి పై పడింది అన్నారు. బి నాగిరెడ్డి అనే వ్యక్తి భూమిని ఆక్రమించి, కులం పేరుతో బెదిరించేందుకు దాసరి రవి అనే వ్యక్తిని అడ్డు పెట్టుకున్నారన్నారు. విషయాన్ని మండల తహసిల్దార్, సీఐ లకు చెప్పిన ఫలితం లేదన్నారు. పైపెచ్చు అధిక మొత్తంలో తనను లంచం అడుగుతూ, ఇవ్వకపోతే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టిస్తావని బెదిరిస్తున్నారన్నారు. చివరకు ఒంగోలు కలెక్టర్ గ్రీవెన్స్ లో కూడా గత సోమవారం ఫైల్ పై సంతకం చేసేందుకు తనను నానా ఇబ్బందులు పెట్టారని వాపోయారు. కేవలం రెండు రోజులలో సర్వే చేసి రిపోర్ట్ ఇస్తామని తహసిల్దార్, జాయింట్ కలెక్టర్ కు చెప్పినప్పటికీ వాస్తవ పరిస్థితులలో అధికారులు తనను బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తనకు న్యాయం చేయాలని, తమ భూమిని భూకబ్జాదారుల చెర నుండి విడిపించాలని కోరారు.

## తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌లో ఘనంగా మట్టల ఆదివారం పండుగ






**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 29)**

ఉలవపాడు టౌన్ బాప్టిస్ట్ చర్చిలో మొదటి సర్వీస్ వారు 29వ తేదీ మట్టల ఆదివారం పండుగను ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు ఖర్జురపు మట్టలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరులైన జేమ్స్, సుధాకర్, సంఘ పెద్దలు, పిల్లలు మహిళలు అందరూ పాల్గొని జయప్రదం చేశారు.

# 15వ డివిజన్‌లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

ఒంగోలు నగరంలోని 15వ డివిజన్‌లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాల మేరకు 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ వసంతాలు సందర్భంగా డివిజన్ లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి, కేక్ కట్ చేసి, స్వీట్స్ పంచుకున్నారు తెలుగుదేశం పార్టీ స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం డివిజన్ అధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు వెనకబడిన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు, ఆయన చనిపోయిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన భుజస్కందాలపై పార్టీని నడుపుతూ పార్టీ కార్యకర్తలని నాయకులని సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి వైపు నడుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పాలూరి వెంకటేశ్వరరెడ్డి, బూత్ ఇంచార్జ్ లు గడ్డిపటి మల్లికార్జున రావు, గుంజిరపల్లి జగదీశ్, గడ్డం మహేష్,లక్కవరపు అరుణ, కన్వీనర్ శివ ,నగర కమిటీ మెంబెర్ యాలటూరి రవి యాలటూరి వేణు, తెలుగుదేశం సీనియర్ నాయకులు మర్రిపూడి శ్రీను, ముప్పా వెంకటరావు, సుశీల, గడ్డం పూర్ణచంద్రరావు, టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి లక్ష్మి నారాయణ, ఐ టీడీపీ అధ్యక్షులు సిద్ధిక్, భూక్యా శ్రీను, సాయి పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్లో నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక
## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మార్చి 29)**

మార్కాపురం జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలని కోరారు. మార్కాపురం జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

# చీరాలలో పండగను తలపించిన టిడిపి ఆవిర్భావ దినోత్సవం







(షణ్ముఖ వెలుగు, చీరాల, మార్చి 29)

పట్టణంలో తెలుగుదేశం పార్టీ 44 వ దినోత్సవ కార్యక్రమం పండగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్, యువ నాయకులు గౌరీ అమర్నాథ్‌లు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.కార్యకర్తల జన సందోహం నడుమ టిడిపి జెండాను ఆవిష్కరించారు. జై ఎన్టీఆర్ అనే నినాదంతో పట్టణం పసుపుమయంతో మారు మోగింది. యువత వర్ధిల్లాలి కొండయ్య నాయకత్వం అంటూ హోరెత్తించారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ... తెలుగు జాతి ఆత్మ గౌరవానికి చిహ్నంగా టిడిపి ఆవిర్భవించి నేటికి 44 ఏళ్ళని అన్నారు. అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని సృష్టించిందని ఆయన తెలిపారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే సరికొత్త నినాదంతో తెలుగుజాతి కీర్తి ప్రతిష్టను నందమూరి తారక రామారావు ప్రపంచానికి చాటి చెప్పాడని తెలిపారు. నేడు కోటి మంది కార్యకర్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చాడని ఎమ్మెల్యే కొండయ్య కొనియాడారు. చంద్రబాబు సారధ్యంలో పనిచేయటం తనకు సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జనార్దన్, చల్లారెడ్డి పాలెం టిడిపి అధ్యక్షులు కీర్తి పూర్ణ, తెలుగు యువత అధ్యక్షులు బాలకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నాగు, సీనియర్ నాయకులు కృష్ణ, చంద్రశేఖర్ నాగేశ్వరరావు, ఆవుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సుంకిరెడ్డిపాలెంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 29)

మండలంలోని సుంకిరెడ్డిపాలెం, కే అగ్రహారం గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో రూ. 2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవే శపెట్టారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా ఈ పార్టీదే. 1985లో ఆ కార్పొరేషన్‌ను స్థాపించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుకూటి, నూక తోటి కొండలరావు, సీనియర్ నాయకులు పిల్లి వెంకటనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, గ్రామంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పమిడిపాడులో దద్దరిల్లిన ఎన్టీఆర్ నినాదం



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మార్చి 29)

మండలంలోని పమిడిపాడు గ్రామంలో సొసైటీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు జాగర్లమూడి జయకృష్ణ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది. స్థానిక పంచాయతీ సెంటర్ లో టిడిపి అభిమానులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కోసం కష్టపడే పని చేసిన నాయకులు, కార్యకర్తలచే టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ జయ కృష్ణ మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు తెలుగు ప్రజల ఆత్మగౌరవం లో తెలుగుదేశం పార్టీని స్థాపించారని అన్నారు. ఆత్మగౌరవం అని నినాదం ఢిల్లీ పీఠాన్ని కదిలించిందని ఆయన గుర్తు చేశారు. ఎన్టీఆర్ పేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశాడని జయ కృష్ణ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ సారధ్యంలో పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీకి జాతీయ స్థాయిలో గుర్తింపురావడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి ఉందని జయ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

## ఆకుపాటి వెంకటేష్‌ను కలిసిన స్వాతి పైప్స్ ఎండి







(షణ్ముఖ వెలుగు, పామూరు, మార్చి 29)

పట్టణంలోని ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు ఆదివారం స్టేట్ స్వాతి పైప్స్ మేనేజింగ్ డైరెక్టర్, సుధ డెంటల్ క్లినిక్ అధినేత డాక్టర్ కవర్తపు అవినాష్, ఎస్పీ ఆఫీస్ సిబ్బంది ఎండి ఖాన్‌లు జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా వారు సరదాగా కొద్ది సేపు ముచ్చటించారు.

## ఏప్రిల్ ఒకటి నుంచి అమలు చేయనున్న కార్మిక, ఉద్యోగ వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

### ఐయఫ్‌టియు జిల్లా అధ్యక్షులు రంగారావు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 29)

కేంద్రంలోని ఫాసిస్ట్ మోడీ ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలు చేయనున్న కార్మిక,ఉద్యోగ వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల ను రద్దు చేయాలని,ఐయఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్,రంగారావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చే శారు, ఏప్రిల్ 1వ తేదీన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కార్మిక వర్గానికి రంగారావు పిలుపునిచ్చారు. ఆదివారం సింగరాయకొండ మండల కేంద్రంలోని ఐయఫ్‌టియు కార్యాలయంలో ఐయఫ్ టి యు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వారిని రంగారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాల ను రద్దు చేశారు, రద్దు చేసిన 29 కార్మిక కార్మిక చట్టాలలో 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్, భవన నిర్మాణ కార్మికుల చట్టం కూడా ఉన్నాయని, వాటి స్థానంలో ఉద్యోగుల కార్మికుల హక్కులు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుతీసుకువచ్చారని, ఈ లేబర్ కోడ్ లుకార్మికులు సంఘం పెట్టు కునే హక్కు తొ పాటు సమ్మె చేసే హక్కు ను కూడా రద్దు చేశారు. అందువలన కార్మికులు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలులోకి రానున్న నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా పోరాడాలని, ఏప్రిల్ ఒకటో తేదీని "బ్లాక్ డే" గా పాటించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ టి వెంకట్రావు, ఐఎఫ్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షులు డొక్కా కోటేశ్వరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె బాబులు, జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ సిహెచ్ నాగయ్య, కోశాధికారి మోషే, జిల్లా నాయకులు సైకం సుబ్బారావు, అల్లాడి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కంభం సీఐ మల్లికార్జున మానవత్వం

### పక్షుల కోసం నీటి సౌకర్యం

### ఎండల్లో పక్షుల దాహం తీర్చేందుకు వినూత్న చర్య

### స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటున్న సీఐ మల్లికార్జున



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

కంభం పట్టణంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచే సంఘటన చోటుచేసుకుంది. కంభం సీఐ మల్లికార్జున ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పక్షుల దాహం తీర్చేందుకు సర్కిల్ పోలీస్ స్టేషన్ బయట కాంపౌండ్ లో ప్రత్యేకంగా నీళ్ల ఏర్పాటు చేసి, స్వయంగా వాటిలో నీరు పోసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. పక్షులు వేసవిలో నీటి కోసం ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, చిన్న పాత్రల్లో నీటిని నింపి ప్రజలు కూడా ఇలాంటి చర్యలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మన చుట్టూ ఉన్న జీవజాలాన్ని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక ప్రజల్లో మంచి స్పందనను రాబట్టింది. పలువురు ఆయన చర్యను ప్రశంసిస్తూ, తామూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతామని తెలిపారు. మనిషితనం అంటే ఇదే చిన్న సహాయం కూడా ప్రాణాలను కాపాడుతుంది.

## యుద్ధం పేరుతో గ్యాస్ సంక్షోభం

### సరఫరా క్రమబద్ధీకరణకు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి రమాదేవి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఇరాన్‌పై కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులను పెట్టుబడిదారులు తమకు అనుకూలంగా మలచుకుని ప్రజలపై దోపిడీకి పాల్పడుతున్నారని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి. రమాదేవి తీవ్రంగా ఆరోపించారు. ఈ పరిస్థితిని నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆమె విమర్శించారు. ఆదివారం నగరంలోని సుందరయ్య భవన్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. యుద్ధం ప్రభావంతో అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు పెరగడంతో దేశంలో గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపారని ఆమె పేర్కొన్నారు. అయితే పెరిగిన ధరలకు తగ్గట్టుగా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గృహ వినియోగంతో పాటు హోటళ్లు, చిన్న పరిశ్రమలు గ్యాస్ కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు.

గ్యాస్ పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నదని, అధికార యంత్రాంగం దానిపై నియంత్రణలో విఫలమైందని దుయ్యబట్టారు. సాధారణ వినియోగదారులకు దొరకని గ్యాస్ బ్లాక్ మార్కెట్‌లో సులభంగా లభించడం వెనుక ఏజెన్సీలు–ప్రభుత్వ యంత్రాంగం లాలూచీ ఉన్నట్లు ఆరోపించారు. గ్యాస్ సరఫరాను తక్షణమే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై స్పందిస్తూ, ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది పొగాకు, శనగలకు ధరలు లేక నిల్వలు పేరుకుపోయాయని, ఈ ఏడాది మొక్కజొన్న, వరి, పొగాకు కొనుగోలు కోసం ఎవ్వరూ ముందుకు రాకపోవడం ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. మార్క్‌ఫెడ్ సంస్థలు అరకొర కొనుగోళ్లతో ఆర్భాటం సృష్టిస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి పంటకు గిట్టుబాటు ధర ప్రకటించి, ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మార్కాపురం బస్సు ప్రమాద బాధితులకు ప్రకటించిన సాయం సరిపోదని, మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని కోరారు. పశ్చిమ ఆసియాలో ఆధిపత్యం కోసం అమెరికా–ఇజ్రాయిల్ కలిసి ఇరాన్‌పై యుద్ధాన్ని తీవ్రతరం చేస్తున్నాయని ఆరోపిస్తూ, వెంటనే యుద్ధ విరమణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ వేదికలపై భారత్ స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కే మాబు, జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త ఎన్టీఆర్
# టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో దామచర్ల








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

ఒంగోలులో వర్గంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదుపరి ఒంగోలు నగరంలోని అద్దంకి బస్ స్టాండ్ నందు దామచర్ల ఆంజనేయులు, ఎన్టీఆర్, పునుగుపాటి కోటేశ్వరరావు విగ్రహాలకు నివాళులు అర్పించి పార్టీ కార్యాలయం లో శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యాలయంలోని విగ్రహాలకు నివాళులు అర్పించడం జరిగినది.తదుపరి ఒంగోలు నగరంలోని ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకల్లో నాయకులు మరియు కార్యకర్తలతో కలిసి వేడుకల్లో జనార్ధన్ పాల్గొన్నడం జరిగినది. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు వారసత్వాన్ని స్మరించుకుంటూ, ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజనరీ నాయకత్వాన్ని, అలాగే యువ నాయకుడు నారా లోకేష్ ప్రగతిశీల కృషిని ఏవి రూపంలో ప్రదర్శించడం జరిగినది. పార్టీ స్థాపన నుంచి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన సీనియర్ కార్యకర్తలను గుర్తించి ఘనంగా సన్మానించారు. గత వైసీపీ ప్రభుత్వంలో మరియు ప్రస్తుతం బాగా పనిచేసిన నాయకులను కూడా గుర్తించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చారిత్రాత్మక అవసరం-అది తెలుగువారి ఆత్మగౌరవ ఉద్యమం" అని పేర్కొన్నారు. మార్చి 29న జరుపుకుంటున్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్తకు, అభిమానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించారని, అది కేవలం రాజకీయ పార్టీ కాకుండా ఒక మహత్తర సామాజిక ఉద్యమమని తెలిపారు. "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పార్టీ ముందుకు సాగిందన్నారు. ఎన్టీఆర్ సంక్షేమ కార్యక్రమాలు, పాలనా సంస్కరణలు విస్తృతమైనవని వివరించారు. తెలుగుదేశం పార్టీని అంతం చేస్తామన్న వారు అడ్రస్ లేకుండా పోయారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు దేశంలో ఎక్కడా లేని స్థాయిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ద్వారా రైతులకు మద్దతు , స్త్రీ శక్తి" ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రజలకు అందించడం జరుగుతున్నది తెలిపారు. కష్టపడిన కార్యకర్తలను గుర్తించి గౌరవిస్తున్నామని భవిష్యత్తులో కూడా కష్టపడిన వారిని గుర్తించి ప్రోత్సహిస్తామని ,గతంలో అధికారంలో ఉన్న వారు అహంకారంతో ఉండడం వల్లే 151 సీట్ల నుంచి 11కి పడిపోయారని విమర్శించారు. ఒంగోలు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఒంగోలు అభివృద్ధి చెందాలని, ప్రతి కుటుంబం సంతోషంగా ఉండాలని లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు ఒంగోలులో కుల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. చట్ట ప్రకారం ఒంగోలులో ముస్లింలకు చెందిన హోర్డింగులను తొలగిస్తే దానికి మతాన్ని అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ముస్లింల అభివృద్ధి కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. ముస్లింల కోసం ఎంతో చేశామన్నారు. వైసీపీ అధినేత జగన్ లాగే రాష్ట్రంలోని వైసీపీ నేతలు అందరూ అబద్దాలతో, అసత్యాలతో, టిడిపి పై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని ప్రజలు జగన్ పాలలో పడిన ఇబ్బందులు మరిచిపోలేదన్నారు. జగన్ సాగించిన భూ దందాలు, కల్తీ మద్యం, అవినీతి, దాడులు, దౌర్జన్యాలు ప్రజలు ఇంకా గుర్తుంచుకునే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికలలో కూడా కూటమిదే అధికారం అన్నారు. జగన్ పార్టీ కాలగర్భంలో కలిసిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఏత్తున పాల్గొన్నడం జరిగినది.

# 21వ డివిజన్‌లో ఘనంగా 44వ ఆవిర్భావ దినోత్సవం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ 21 వ డివిజన్ అధ్యక్షులు గొల్లపూడి బాబురావు ఆధ్వర్యంలో దేవుడు చెరువు సెంటర్ నందు ఘనంగా 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైవి సుబ్బారావు, నాయకులు మాట్లాడుతూ పేదల బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్వర్గీయ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ లోని నాయకులు నాగబోయిన చలపతిరావు, కన్వీనర్ కోటపాటి కాశీ రావు, బూత్ ఇంచార్జి ఇంచార్జిలు నాయబ్ రసూల్, పొన్నరకు మురళి, శ్రీనాధు, గుంజి నరసింహారావు, జూటూరు సాయి, దేవరకొండ అనుపమ కుమార్ నాయకులు రమేష్ ఝాన్సీ, హనుమంతరావు,చంగ్రశేఖర్ యాదవ్, వెంకటేష్, ఇస్మాయిల్, ఆస్మా, భాష, నారాయణ, మస్తాను, శ్రీనివాసరెడ్డి, ఈ బి రెడ్డి, శీను,లక్ష్మి. భారతి బత్తుల సుభాషిణి.బత్తుల శీను, తదితరులు, కార్యకర్తలు పాల్గొని తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెన్నారెడ్డిపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 29)**

మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామంలో టిడిపి పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఆరికట్ల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కోటపాటి వెంకటేరెడ్డి కుందురు సత్యం నాయకులు కేక్ కట్ చేసి టిడిపి జెండా ఎగరావేశారు అనంతరం టిడిపి గ్రామ సీనియర్ నాయకులు ఈదర శ్రీనివాసరెడ్డి, చింతం తిరుపతయ్య, యేరువా వెంకటరెడ్డి, పొట్లపాటి మోహన్ రావు, అక్కలి బాలకాశయ్య, గడ్డం బాలకాశయ్య సాలువతో సత్కరించారు.

# గుండ్లకమ్మ నదిలో పసుపు కెరటం
# అద్దంకిలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు

## మణికేశ్వరంలో పడవలతో కార్యకర్తల వినూత్న ప్రదర్శన
## రెపరెపలాడిన పసుపు జెండాలు



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో మిన్నంటాయి. మండలంలోని మణికేశ్వరం గ్రామంలో పార్టీ శ్రేణులు అత్యంత వినూత్నంగా ఈ వేడుకలను నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు. స్థానిక గుండ్లకమ్మ నదిలో పడవలతో ప్రదర్శన చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

**నదిపై రెపరెపలాడిన పసుపు జెండాలు....**

ఆదివారం మణికేశ్వరం గ్రామ సమీపంలోని గుండ్లకమ్మ నది వద్దకు చేరుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పడవలపై పార్టీ జెండాలను కట్టి నదిలో ఊరేగింపు నిర్వహించారు. పడవలు పసుపు జెండాలతో నదిలో ప్రయాణిస్తూ "జై తెలుగుదేశం జోహార్ ఎన్టీఆర్.. జై చంద్రబాబు జై గొట్టిపాటి" అంటూ కార్యకర్తలు చేసిన నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని కొనియాడారు. 44వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ వినూత్న కార్యక్రమం చేపట్టామని తెలిపారు. గ్రామాల్లో పసుపు సైన్యం ఎంతో ఉత్సాహంగా ఉందని, రాబోయే రోజుల్లో పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు షేక్ కరిముల్లా,బలరామిరెడ్డి,మాథ్యూస్, రూబేను,వర్ధనరావు,రఫీ, హుస్సేన్, అబ్రహాం, మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికలకు ఘన సన్మానం



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**

రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఇటీవల పదవి పొందిన కటికల వెంకటరత్నంను జడ్పిటిసిల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, వెలిగండ్ల మండల పార్టీ నాయకులు వెలిగండ్ల జడ్పిటిసి కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ అధిష్టానం కనిగిరి నియోజకవర్గ బాధ్యులు నారాయణ యాదవ్ తనపై నమ్మకం ఉంచి రాష్ట్రస్థాయి పదవి ఇచ్చినందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం నుంచి వారికి అందాల్సిన సంక్షేమ ఫలాల కోసం వారి పక్షాన పోరాటం చేస్తామని పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన ప్రతీ ఘనంగా నిర్వహిస్తామని అన్నారు తనను ఘనంగా సన్మానించిన జిల్లా జడ్పిటిసిల సంఘం ఉపాధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డికి, వెలిగండ్ల మండల వైయస్సార్సీపి నాయకులకు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కటికల వెంకటరత్నం ధన్యవాదాలు తెలిపారు.

# కంభంలో వడగళ్ల వాన



**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)**

పట్టణంలో ఆకస్మికంగా కురిసిన ఈదురుగాలులతో వడగళ్ళ వాన కురిసింది. గాలి వేగం ఎక్కువగా ఉండటంతో చెట్లు ఊగిపడే పరిస్థితులు ఏర్పడ్డాయి. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి ముందస్తుగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో కొంతమేర విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఉదయం నుండి విపరీతమైన ఎండ తీవ్రత ఎదుర్కొన్న ప్రజలు సాయంత్రం ఒక్కసారిగా వడగళ్ళ వాన కురవడంతో ఉపశమనం పొందారు.



# టీడీపీ 44 ఏళ్ల మహాప్రస్థానం కంభంలో ఘనంగా టీడీపీ జెండా ఆవిష్కరణ

### ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి





(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మార్కాపురం జిల్లా కంభం మండలంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు పసుపు కండువాలు ధరించి నినాదాలతో సందడి చేశారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటివరకు ప్రజలకు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రయాణం ప్రజల ఆశీర్వాదంతోనే సాధ్యమైందని, రానున్న రోజుల్లో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మేదరమెట్లలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మార్చి 29)

మేదరమెట్ల గ్రామంలో టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నె రామారావు కార్యాలయం నందు ఆదివారం 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఆర్భాటంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె రామారావు పాల్గొని దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ రాబోయే రోజుల్లో జాతీయ పార్టీగా ఏర్పడుతుందని అన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం లో నుండి ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని రామారావు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని ఆ పార్టీ జెండా కింద ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆయన తెలియజేశారు. మహిళలకు ఆస్తి హక్కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చట్టసభల్లో ప్రాతినిత్యం కల్పించింది ఎన్టీఆర్ అని రామారావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా టిడిపి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎల్ఈడీ లైట్లపై కంభం పోలీసుల కఠిన చర్యలు

### సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ పలు వాహనాల పై చర్యలు



(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)

మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం రాత్రి కంభం పట్టణంలో రహదారి భద్రతకు భంగం కలిగిస్తున్న అధిక వెలుతురు గల ఎల్ఈడీ లైట్లపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో, నిబంధనలు ఉల్లంఘిస్తూ అధిక ప్రకాశంతో ఉన్న ఎల్ఈడీ లైట్లను ఉపయోగిస్తున్న వాహనాలను ఆపి వాటిని వెంటనే తొలగించారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున మాట్లాడుతూ, రాత్రి సమయంలో అధిక వెలుతురు లైట్లు ఎదురుగా వస్తున్న వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలిగించడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి అక్రమ లైట్లపై నిరంతరం చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, అనధికారిక మార్పులు చేయకుండా ఉండాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి తనిఖీలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






# నేడు ఎమ్మెల్యే ఏలూరి టూర్ షెడ్యూల్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మార్చి 29)

నియోజకవర్గంలోని పర్చూరు, చిన్నగంజాం మండలాల్లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సోమవారం విస్తృతంగా పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలతో పాటు పి4 కార్యక్రమం మొదటి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొంటారని క్యాంపు కార్యాలయం సిబ్బంది తెలిపారు. ఉదయం10 గంటలకు పర్చూరు మండలం నాగులపాలెంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అర్బన్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో భాగంగా నూతన (గృహప్రవేశం) గృహాన్ని ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా ప్రారంభిస్తారు. 11 గంటలకు చింతగుంపల గ్రామంలో రూ. 1.60 కోట్ల వ్యయంతో నిర్మించిన రహదారిని ప్రారంభిస్తారు. 11.15 గంటలకు రూ. 19 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి అనంతరం గ్రామంలో రూ. 26 లక్షలతో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నూతన తరగతి గదులు, అంగన్వాడి భవనాన్ని ప్రారంభించి గ్రామంలో జరిగే సభలో పాల్గొంటారు. భోజనం అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పెద్దగంజాం నుంచి కొత్తగొల్లపాలెం వరకు రూ. 1.15 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు కొత్తగొల్లపాలెం గ్రామంలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన జీరో పావర్టీ పి4 వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. చివరిగా మార్గదర్శి, బంగారు కుటుంబాలతో ముఖాముఖి నిర్వహిస్తారు.

# ఘనంగా విజయ కృష్ణ ఎకోసిటీ బ్రోచర్ ఆవిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)

ఒంగోలు నగర పరిధిలోని సౌత్ బైపాస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విజయ కృష్ణ ఎకోసిటీ బ్రోచర్ ను ఒంగోలు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, తహసిల్దార్




మధుసూదన్ రావు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంచర్ అధినేత పావులూరి విజయ కృష్ణ మాట్లాడుతూ తమది డిటిసీపి అప్రూవల్ వెంచర్ అన్నారు. విశాలమైన సిమెంట్ రోడ్లతో, చుట్టూ కాంపౌండ్ వాల్ తో, రోడ్డుకు ఇరువైపులా పచ్చని చెట్లతో, కార్పొరేట్ హాస్పటల్ కు సమీపంలో, సౌత్ బైపాస్ రోడ్డుకు అతి సమీపంలో వెంచర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫేసుల విద్యుత్తు లైనులతో, విశాలమైన పార్కు ఏరియాతో తన వెంచర్లో అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. ఒంగోలు నగర వాసులు తమ వెంచర్ను సందర్శించి ప్లాట్లు కొనుగోలు చేయాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం భూమి పూజ నిర్వహించారు. బ్రోచర్ ఆవిష్కరణలో అరవింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మందలపు నరేంద్రబాబు,తిప్పరపల్లి రవితేజ, అబ్బూరి శ్రీనివాసరావు, చింతపల్లి గోపి,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కొరిశపాడులో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మార్చి 29)

కొరిశపాడు గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు భవానీ ప్రసాద్‌రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసరావులు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు భవాని ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెచప్పుడు ఎన్టీఆర్ నేటికీ బ్రతికే ఉన్నాడని అన్నారు. తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ బ్రతికే ఉంటాడని చెప్పారు. తెలుగోడి ఆత్మగౌరవం లో నుండి అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని భవానీ ప్రసాద్ రెడ్డి తెలియ చేశారు. మండల పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తమ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తోపాటు తామంతా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే తమ లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ నేతల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29)**
తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, జననేత స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా స్థానిక పెద్ద బస్టాండ్ సెంటర్లో నాయకులు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేశారు. పార్టీ పతాకాన్ని టిడిపి నాయకులు ఆవిష్కరించారు. జై తెలుగుదేశం - జోహార్ ఎన్టీఆర్ నినాదాలతో ఆ ప్రాంతమంతా హోరెత్తింది. 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి, పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వేడుకలకు విచ్చేసిన అభిమానులు, ప్రజలకు కేక్, మిఠాయిలు అందజేశారు. తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో భాగస్వాములైన కార్యకర్తలకు, అభిమానులకు నాయకులు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అద్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ ప్రతాప్, ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ షబ్బీర్, పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మండల మాజీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# సుంకిరెడ్డిపాలెంలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 29)**
మండలంలోని సుంకిరెడ్డిపాలెం, కే అగ్రహారం గ్రామాలలో టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా టిడిపి జెండా ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా ఈ పార్టీదే. 1985లో ఆ కార్పొరేషన్‌ను స్థాపించారు. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరుకూటి, నూక తోటి కొండలరావు, సీనియర్ నాయకులు పిల్లి వెంకటనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి గ్రామంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాచగల్ల సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవం





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 29)**
మండల కేంద్రమైన ఉలవపాడులో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాచగల్ల సుబ్బారావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని 12 పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాచపూడిలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మార్చి 29)**
మండలంలోని రాచపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తలపనేని శ్రీనివాసరావు, జాగర్లమూడి వెంకట సుబ్బారావు లు పాల్గొని కార్యకర్తలతో కలిసి టిడిపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందని అన్నారు. రూపాయికి కిలో బియ్యం ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ కి దక్కుతుందని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందనికృషి ఉందని వారు చెప్పారు. తమ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంస్కృతిక రాయబారులుగా ఎదగాలి

## శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 29)**
విద్యార్థులు పురాణ విజ్ఞానంతో పాటు హైందవ సంస్కృతికి సంబంధించిన వేదాలు ఉపనిషత్తులు భారత భాగవత రామాయణ కావ్యాలతో పాటు జ్ఞాన గీత అయిన భగవద్గీత శ్లోకాలు కూడా చక్కగా నేర్చుకోవాలని సాంస్కృతిక రాయబారులుగా ఉన్నత స్థితికి ఎదగాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు. ఆదివారం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్ర భవన్ లో ఏర్పాటైన శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో ఆమె పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గోవింద నామాలలోని విశేషాలను విద్యార్థులకు వివరించి చెప్పారు. పలువురు విద్యార్థులు శతక పద్యాలతో పాటు గోవింద నామాలు హనుమాన్ చాలీసా.. భగవద్గీత శ్లోకాలతో పాటు ప్రముఖ కవి రాయప్రోలు సుబ్బారావు రచించిన ఏ దేశమేగినా ఎందుకాలిడినా ఏ పీఠ మెక్కినా ఎవ్వరెదురైన, పొగడరా నీ తల్లి భూమి భారతిని, నిలపరా నీ జాతి నిండు గౌరవము అనే గేయాన్ని ఆలపించారు.కొందరు విద్యార్థులు తాము శిక్షణ పొందుతున్న భరతనాట్యం, కరాటే అంశాలను ప్రదర్శించారు. శ్రీ గిరి దేవస్థానం నిర్వాహకులు కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులతో పాటు భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. శ్రీగిరి దేవస్థానం, చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరి గో క్షేత్రంలో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నుండి చక్కటి స్పందన లభిస్తుండడం పట్ల కార్యక్రమ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రయాణికుల భద్రతే లక్ష్యం

## ప్రైవేట్ బస్సుల పై తనిఖీలు నిర్వహించిన సీఐ మల్లికార్జున

**(షణ్ముఖ వెలుగు, కంభం, మార్చి 29)**




మార్కాపురంలో ఇటీవల జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శనివారం రాత్రి కంభం సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో కంభం మీదుగా ప్రయాణించే ప్రైవేట్ బస్సులను నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముఖ్యంగా బస్సుల్లో ఎమర్జెన్సీ డోర్లు సక్రమంగా ఉన్నాయా లేదా,ప్రమాదాల సమయంలో మంటలను అదుపు చేసేందుకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలు ఉన్నాయా అని చెక్ చేశారు.



డ్రైవర్లు మద్యం సేవించి వాహనం నడుపుతున్నారా లేదా అన్నదానిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతకు ఎలాంటి రాజీ ఉండదని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జున హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవాలు







**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మార్చి 29)**

విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు, తెలుగుజాతిగుండెచప్పుడు, పేదలపాలిట పెన్నిధి, పేద, బలహీనవర్గాల ఆశాజ్యోతి, తెలుగు జాతి ఔన్నత్యాన్ని నలుమూలల చాటి చెప్పిన యుగపురుషుడు, అగ్రగన్యుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి నేటికి 44 సంవత్సరాలు అయ్యింది. దీంతో తెలుగు రాష్ట్ర ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని అన్ని పంచాయతీలలో పసుపు జెండాలను ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవ వేడులను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావానికి ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న వైఖరిని గమనించిన ఎన్‌టి రామారావు ఉమ్మడి ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలు అనేక విధాలుగా కష్టనష్టాలను ఎదుర్కోవడం గమనించడం జరిగిందన్నారు. అప్పటికే ఆయన సినీరంగంలో అగ్రగణ్యుడిగా పేరు పొందాడన్నారు. తెలుగు ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం 1982, మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేశారన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలకే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిన ఏకైక ప్రాంతీయ పార్టీ నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. ప్రజా సంక్షేమం కోసం కిలో రెండు రూపాయలకు రేషన్ బియ్యం, మహిళలకు ఆస్తిలో వాటా, జనతా వస్త్రాలు, పెన్షన్ లాంటి ఎన్నో పథకాలను పెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. అనంతరం ఆయన 1996 జనవరి 18వతేదీన మృతి చెందడం జరిగిందన్నారు. తరువాత పార్టీ పగ్గాలను నారాచంద్రబాబు నాయుడు చేపట్టడం జరిగిందన్నారు. ఈయనకున్న రాజకీయ అనుభవంతో రాష్ట్రాన్ని అన్ని విధాల అన్ని రంగాలలో విజన్‌తో పని చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా, సర్వాంగ సుందరంగా ప్రజాభిప్రాయానికి అనుగుణంగా, ప్రజా ప్రభుత్వ దిశగా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఇప్పటికీ ఆంధ్ర రాష్ట్రానికి అమరావతిని రాష్ట్ర రాజధానిగా, విద్యావంతులకు ఉపాధి కలిగే విధంగా పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు, రైతు సోదరులకు అనేక రకాల ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి ప్రజల హృదయాలలో మంచి స్థానాన్ని సంపాదిం చుకుంటున్నారన్నారు. విద్య, వైద్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని భారత దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్రనాయకులు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉడుముల చిన్నపరెడ్డి, రాష్ట్ర కమ్మ సామాజిక డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పి గోపీనాథ్ చౌదరి, ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, నాగ తిరుపతయ్య, చలమయ్య, నంబుల లక్ష్మయ్య, కందుల చిట్టిబాబు, గుర్రపుసాల నరసింహారావు, ఎం వెంకట్, పసల వెంకటేశ్వర్లు, రాజారపు నాగ తిరుపతయ్య, ఆర్ గురువయ్య, ఆర్ సుబ్బారావు, గౌతగట్ల సుబ్బయ్య, ఈర్ల వెంకటయ్య, ఈర్ల పెద్దకాశయ్య, కాళంగి శ్రీనివాసులు, కోలగట్ల కాశీశ్వర్‌రెడ్డి, గోసు వెంకటేశ్వర్లు, ఏరువ వెంకటరెడ్డి, వెన్న వెంకటరెడ్డి, దోగిపర్తి మల్లికార్జునరావు, ఎస్‌కె చిన్నకాశీం వలి, ఎస్‌కె మహబూబ్ బాషా, రిటైర్డ్ ఆర్మీ జవాన్ ఎస్‌కె భాష, పి జాన్సనియన్, వి నాగేంద్ర, ఎం డేవిడ్, కూరగాయల కాసిం వలి, ఎస్‌కె బాదుల్లా, పొదిలి వెంకటేశ్వర్లు, తూంపాటి పెద్ద కాశయ్య, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాలతో స్వీట్స్ పంపిణీ చేశారు.

# గునుపూడి భాస్కర్‌కు సత్కారం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 29)**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలలో భాగంగా మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు బజార్‌లో ఏర్పాటు చేసిన మార్కాపురం నియోజకవర్గంలోని సీనియర్ నాయకుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు.

# ప్రజలందరికీ శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆశీర్వాదాలు


## ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

**(షణ్ముఖ వెలుగు, బద్వేలు, మార్చి 29)**

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి స్పటిక శివాలయం తృతీయ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రామనబోయిన మురళి, గౌరవ అధ్యక్షులు వంకెల పెద్ద పోలిరెడ్డి, ఆలయ వేద పండితులు బ్రహ్మశ్రీ సత్యనారాయణ శర్మ పూర్ణకుంభంతో వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కన్వీనర్లు సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మైదుకూరు నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలకులు రాజగోపాల్‌రెడ్డి, బద్వేలు జడ్పిటిసి పోలిరెడ్డి, డిఎడిఎల్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ కౌన్సిలర్లు సత్యనారాయణ, పద్మావతి, సర్పంచ్ జయరాంరెడ్డి, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగిద్దాం

## గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్




**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 29)**

ఎన్‌టిఆర్ ఆశయాలను కొనసాగించాలని గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్ అన్నారు. ఆదివారం గొట్లగట్టు పంచాయతీలో సర్పంచ్ పెరికె సుఖదేవ్, సీనియర్ నాయకులు పరిటాల సుబ్బయ్య ఆధ్వర్యంలో 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుఖదేవ్ మాట్లాడుతూ తెలుగు వారికోసం ఏర్పడ్డ పార్టీ, తెలుగు జాతి ఐక్యతను ప్రపంచానికి చాటిన పార్టీ తెలుగుదేశం అన్నారు. ఎన్‌టిఆర్ స్థాపించిన పార్టీని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనసాగిస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్నారన్నారు. దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టిపాటి సూరి, ఇతర నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# సియస్‌పురం పార్టీ కార్యాలయంలో టీడీపీ జెండా ఆవిష్కరణ




**(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, మార్చి 29)**

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు సియస్‌పురం టౌన్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సియస్‌పురం టౌన్ అధ్యక్షులు బత్తుల వేంకటాద్రి, సింగిల్ విండో చైర్మన్ చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ నర్సయ్య, మండల మాజీ ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మాలకొండయ్య, మండల ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు కృష్ణంరాజు, క్లస్టర్ ఇంఛార్జి వెంకట కొండయ్య, సీనియర్ రైతు ఉపాధ్యక్షులు గజ్జల కోటిరెడ్డి, కటరు తిరమలయ్య, నాయకులు పోకల మాల్యాద్రి, మాలకొండయ్య, మాబువలి, నాగరాజు, యేసుదాసు, వెంకట రామయ్య, ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com